# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగం 2024-25

Happy Ugadi

TV4 TELUGU

నిజమే మా నైజం






శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

VEDANTHA

DEVELOPERS

HYDERABAD | VIJAYAWADA | VISAKHAPATNAM

**Corporate Office :**

# 501, 1st Floor, SBR Arcade
Metro Pillar No.1665. Road No.36
Jubilee Hills, Hyderabad-500033

**Branch Office :**

D.No. 57-13-3, Jaya Arcade, 2nd Floor
New Postal Colony, West Road-2
Patamata, Vijayawada-520010

9603115115


YouTube TV4TELUGUINDIA  TV4TELUGU  TV4TELUGUINDIA  www.tv4india.com  tv4indiatelugu@gmail.com

# VEDANTHA
## — DEVELOPERS —

ప్రియమైన ఖాతాదారులకు మరియు శ్రేయోభిలాషులకు నమస్కారములు

3 సంవత్సరముల క్రితం రియల్ ఎస్టేట్ రంగంలో ఉద్భవించిన "వేదాంత డెవలపర్స్" అనతి కాలంలో హైదరాబాద్ మరియు విజయవాడలలో విస్తరించింది.

హైదరాబాద్‌లో **HMDA/ DTCP** వారి అనుమతితో 4 ప్రాజెక్టులు, విజయవాడలో **CRDA & DTCP** వారి అనుమతితో 2 ప్రాజెక్టులు ప్రారంభించటం జరిగింది. మీఅందరి సహాయ సహకార సామర్థ్యాలతో, ఖాతాదారుల ఆదరాభిమానాలతో, శ్రేయోభిలాషుల ఆశీస్సులతో, మార్కెటింగ్ సిబ్బంది అండదండలతో, సంస్థ పరిపాలనా విభాగం వారి సహకారంతో సంస్థ అద్వితీయంగా అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో మీ అందరి ఆదరాభిమానాలు, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ సంస్థకు అండగా ఉండాలని ఆకాంక్షిస్తూ మీ అందరికీ

**శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో...**

మీ

**వేదాంత గ్రూప్ ఆఫ్ కంపెనీస్**

**కలవకూరి అనిల్ కుమార్**
చైర్మన్

**గోంట్ల సోమశేఖర్**
సి.ఎఫ్.ఓ.

**విన్నకోట సురేష్**
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**Our Successful on going Projects**

*Raghavendra colony @ Indresam*
Indresam Village, Patancheru

**LALITHA GARDENIA**
@Chintalcheruvu, Patancheru

Pavan's
**GREEN WEST**
Quality living for the future
— @ RUDRARAM —


**Kammeta Greens**

**Lake City**
*@ Sadasivapeta*

**AROMA ELITE**
**GREENS**
**(DTCP Layout)**







**VEDANTHA DEVELOPERS PVT LTD**
# 501, 1st Floor, SBR Arcade, Metro Pillar No. 1665,
Road No. 36, Jubilee Hills, Hyderabad-500033.
HYDERABAD | VIJAYAWADA | VISAKHAPATNAM
✆ : 9603115115

# పంచాంగ శ్రవణ ఫలము

తిథి ర్వారంచ నక్షత్రం యోగ: కరణ మేవచ-వంచాంగమితి విఖ్యాతం లోకోయం కర్మసాధక:
తిథేశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్యవర్ధనం-నక్షత్రాద్ధరతే పాపం యోగాద్రోగ నివారణం
కరణాత్కార్య సిద్ధిశ్చ పంచంగ ఫలం త్విదం - కాల విత్కర్మ కృద్ధీమాన్ దేవతానుగ్రమం లభేత్॥

పంచాంగము అనగా 5అంగములు(అవయములు)కలిగినదని అర్ధం. కాలమునకు 5అవయవములు కలవు. అవి తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము. ఈ 5 కాలము యొక్క ఫలమును వెల్లడించును. కార్యమును సాధింపదలచిన జనులు ఈ ఐదింటి గూర్చి తెలుసుకొనవలెను.

తిథులలో నంద, భద్ర, జయ, రిక్త, పూర్ణ అను భేదములు కలవు. మరియు పాఢ్యమి మొ॥లగు తిథులకు అగ్ని మొదలగువారు దేవతలు. ఈ భేదములను తెలుసుకొని, ఆయా తిథులయందు నిర్ధిష్టవిధానముగా ప్రవర్తించుటవలన అష్టైశ్వర్యాలను, సంపదలను పొందుచున్నారు. సూర్యాది నవగ్రమముల ప్రభావముచే ఏర్పడిన వారములను తెలుగుకొని ప్రవరి&ంచుట వలన ఆయువు పెరిగి కార్యసిద్ధి లభిస్తుంది.

క్షిప్ర, దస్ర, మైత్ర, మృదు, స్థిర, ఉగ్ర, సాధారణ, చరబేధములు కలిగిన అశ్వనీ మొదలగు 27నక్షత్రముల విధానములు తెలుసుకొనుటవలన పాపము నశించుచున్నది. విష్కంభము మొదలగు 27యోగములను తెలుసుకొనుటవలన రోగ నివారణ జరుగుచున్నది. బవ మొదలగు కరణముల గూర్చి తెలుసుకొనుటవలన కార్యసిద్ధి జరుగును.

ప్రతిపత్, చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్ధశి, పూర్ణిమ, అమావాస్య, అవమా, త్రిద్యుస్పృక్ తిథులు అశుభప్రదములు.

ఆదివారము, మంగళవారము, శనివారములు అశుభప్రదములు

భరణి, కృత్తిక, పునర్వసు, ఆశ్లేష, మక, పూర్వఫల్గుణి, పూర్వాషాడ, పూర్వాభాద్ర, విశాఖ, జేష్ఠ నక్షత్రములు అశుభప్రదములు

విష్కంభము, గండము, అతిగండము, శూలము, వ్యాఘాతము, పరిఘ పూర్వార్ధము, వ్యతీపాత్, వైధృతి యోగములు అశుభప్రదములు

కరణములలో... విష్టి అశుభప్రదము, భద్ర మంగళప్రదము

బహుళ తృతీయ, దశమి ఉత్తరార్ధము రాత్రియందును, సప్తమి, చతుర్ధశి పూర్వార్ధము పగటియందును ఉన్న విష్టి మంచిది కాదు. పూర్ణిమ పూర్వర్ధపు విష్టియును మంచిది కాదు. ఈ విధముగా తిథి, వార, నక్షత్ర, యోగ, కరణముల కాలస్వరూపము, ఫలితములను తెలుసుకొని ఆయా కర్మలను చేయు బుద్ధిమంతులు దేవతల అనుగ్రహం పొందుదురు. అభీష్టసిద్ధి కలుగును.

## శ్రీ మహాలక్ష్మీగణపతయే నమ:

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం। ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే॥
సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణిక: లంబోదర్శ వికటో, విఘ్నరాజో గణాధిప:
ధూమకేతుర్గణాధ్యక్ష: ఫాలచంద్రో గజానన వక్రతుం శ్శూర్పకర్ణో: హేరంబ స్కందపూర్వజ:
షోడశూతాని నామాని య:పఠేచ్ఛరణుయాదపి విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే వక్రతుండ మహాకాయ, కోటిసూర్య సమప్రభ
నిర్విఘ్నం కురుమే దేవ, సర్వకార్యేషు సర్వదా... శ్రీరస్తు। శుభమస్తు॥ అవిఘ్నమస్తు॥




ఎర్ర చందనం చెట్లపై ఇన్వెస్ట్ చెయ్యండి...
మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యండి



ఎర్రచందనం ఫామ్‌ల్యాండ్స్

గజం 8,999 @ విజయవాడ

కేవలం 7 లక్షల రూపాయలతో 25 సెంట్ల భూమి 100 ఎర్రచందనం మొక్కలతో రిజిస్ట్రేషన్. కేవలం 7 లక్షలతో 10-12 ఏళ్లలో కోట్ల రాబడి.15 ఏళ్లపాటు నిర్వహణాబాధ్యత పట్టాదారు పాస్‌బుక్‌తో పాటు ఇ.సి., అడంగళ్‌లో మొక్కల నమోదు. మొక్కల రంగంలో మొదటిసారిగా అగ్రికల్చర్ సొసైటీ ఏర్పాటుచేసి కస్టమర్‌ను మెంబర్‌గా చేసుకుని మొక్కలు పెంచుతున్న ఏకైక సంస్థ

విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారికి కేవలం 1 కి.మీ దూరంలో, గేటెడ్ కమ్యూనిటీలు, ఇంటర్నేషనల్ స్కూల్, ఇంజనీరింగ్ కాలేజీలకు అతి సమీపంలో నెప్పల్లి, కోలవెన్ను దగ్గర 100% వాస్తు, క్లియర్ టైటిల్‌తో విజయవాడ తూర్పు బైపాస్‌కు 1 కి.మీ. ఎయిర్‌పోర్ట్‌కు కేవలం 10 కి.మీ.దూరంలో

BHAVANI INFRA & DEVELOPERS

Vigneswara Heights, # 59A-21-1/1A, Flat No. 301,
RR Gardens,High School Road, Patamata, Vijayawada
bhavaniinfra25@gmail.com, Ph: 9100 38 5555.



ఇంటూరి శివశంకర్‌రావు
మేనేజింగ్ డైరెక్టర్

బ్యాంకులో డిపాజిట్ చేయడం కన్నా భూమిపై ఇన్వెస్ట్ చేయడం మిన్న

## మౌఢ్యమి నిర్ణయము

01-5-2024 చైత్ర బహుళ నవమి బుధవారం రాత్రి గం. 3-35 ని.లకు ప్రాగస్తమిత శుక్ర మౌఢ్యారంభం
05-5-2024 చైత్ర బహుళ ద్వాదశి ఆదివారం ఉదయం గం. 7-38 ని.లకు పశ్చాదస్తమిత గురు మౌఢ్యారంభం
01-6-2024 జ్యేష్ఠ బహుళ దశమి శనివారం రాత్రి గం. 7-12 ని.లకు ప్రాగుదిత శుక్ర మౌఢ్య త్యాగము
07-7-2024 ఆషాఢ శుద్ధ విదియ ఆదివారం సాయంత్రం గం. 5-18 ని.లకు పశ్చాదుదిత గురు మౌఢ్య త్యాగము
18-3-2025 ఫాల్గుణ బహుళ చవితి మంగళవారం ఉదయం గం. 7-15 ని.లకు పశ్చాదస్తమిత శుక్ర మౌఢ్యారంభం
28-3-2025 ఫాల్గుణ బహుళ చతుర్దశి శుక్రవారం రాత్రి గం. 6-33 ని.లకు ప్రాగుదిత శుక్ర మౌఢ్య త్యాగము

**క్రోధివత్సర ఫలం** : సస్య వృద్ధి బాగుగా యుండును. దంపతులు పరస్పరం వైరం విడి సంయమనముగా ఉండవలెను, పాలకులు స్వార్థబుద్ధితో ఉందురు. వారి మధ్య ఘర్షణ వాతావరణం ఉండును.

**సావన వర్ష ఫలం** : సావనవర్షాధిపతి రవియగుట వలన దేశాలు గొప్ప సేనలతో శత్రు దేశములపై దండెత్తు యుద్ధ వాతావరణము యుండును. సమాచార వ్యవస్థ కుంటుపడును. దేశముల మధ్య రాయబార వ్యవస్థలు విఫలమగును, మధ్యవృష్టి కలుగును.

**బార్హస్పత్యమాన ఫలం** : బార్హస్పత్యమానముచే నలనామ సంవత్సరమగుట వలన సస్యములు మధ్యమ ఫలములు. ధరలు సమముగా యుండును పాలకులు సంక్షభములను ఎదుర్కొనెదరు. అగ్నిప్రమాదములు అధికముగా సంభవించును.

**మేషసంక్రమణ ఫలం** : ది.13-4-2024 చైత్ర శుద్ధ పంచమి తత్కాల షష్ఠి శనివారం రాత్రి 11-17 ని.లకు రవి మేష రాశి ప్రవేశం. అల్ప వర్షం. వెలలేని కలహములు, అగ్ని భయము.

**రవి ఆరుద్ర ప్రవేశ ఫలం** : ది.22-6-2024 జ్యేష్ఠ బహుళ పాడ్యమి శనివారం ఉదయం గం.8-10 ని.లకు రవి ఆరుద్రనక్షత్ర ప్రవేశం. పగటియందు ఆరుద్ర ప్రవేశము సస్యనాశనము, జగద్విపత్తు, మందకరము. ధరలు తగ్గును. మూలా నక్షత్రమందు రవి ఆరుద్ర ప్రవేశము శుభదాయకము, శుక్ల యోగం వృద్ధిని తెలియజేయును. బాలువ సుభిక్షమును ఇచ్చును. పూర్ణ జలారాశియగు కర్కాటక లగ్నమున ఆరుద్ర ప్రవేశం పంటల వృద్ధిని తెలియజేయును

**క్రోధివత్సర ఫలం** : సస్య వృద్ధి బాగుగా యుండును. దంపతులు పరస్పరం వైరం విడి సంయమనముగా ఉండవలెను, పాలకులు స్వార్థబుద్ధితో ఉందురు. వారి మధ్య ఘర్షణ వాతావరణం ఉండును.

**సూర్య/చంద్ర గ్రహణములు** : ఈ ఏడాది మన దేశంలో ఎక్కడా కూడా ఎటువంటి గ్రహణములు గోచరించవు.

## పశుపాలక వర్ష వర్షాడక నిర్ణయం

పశు పాలకుడు, గోష్ఠాగార ప్రాపకుడు (స్థాన సంరక్షకుడు) యముడు. గోష్ఠాద్బహిష్కర్త బలరాముడు ధరలు తగ్గు, స్వల్ప వృష్టి అల్ప క్షీరము, స్వల్ప పంటలు, నిత్యము పశు పీడ, పశువులు గ్రాసము కొరవై అల్లాడుచుండును. అధకము వేశ్యల హస్తగతమైయుండును. ఈకాలమున ధాన్యాది వస్తువుల ధరలు తగ్గును. మంచి వర్షములు కురియును. వృద్ధాప్య దశయందు యుండుటచే సస్యానుకూల వర్షములు పాడిపంటల సమృద్ధి ప్రజలు సుఖ సౌఖ్యములు అనుభవించుట, ధాన్యాదుల ధరలు తగ్గుట, ఉత్పత్తి అధికమగుల వలన ధరలు తగ్గును.




# శ్రీ క్రోధి నామ సంవత్సర ఫలం ( 2024-25)

**ఈ సంవత్సరంలో రాజు-కుజుడు, మంత్రి-శని, సైన్యాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి-శని, ధాన్యాధిపతి-చంద్రుడు నస్యాధిపతి, నీరసాధిపతి-కుజుడు, రసాధిపతి-గురుడు అగుటచేత ఈ నవనాయకులలో 2 ఆధిపత్యములు శుభులకు, 7 ఆధిపత్యములు పావులకు వచ్చినవి**

నాయకులు ప్రజాభిమనము పొందుటకు, ఓట్లు రాబట్టుకొనుటకు, విజయము సాధించుటకు, సభలు, సమావేశములను ఏర్పాటుచేసి ఇంటింటికి వెళ్లి ప్రచారము చేయుదురు. శక్తికి మించిన పథకములను, వాగ్ధానములనుచేయుదురు. దౌర్జన్యము, కొట్లాటలు, హింసాకాండపెరుగును. డబ్బు, వస్తువులు పంచిపెట్టుట జరుగును, అవినీతి ఎక్కువగును. ప్రజలు అనుభవించుచున్న కష్టనష్టములను దృష్టిలో ఉంచుకుని సుఖ, క్షేమములు, అభివృద్ధికి సమర్ధవంతముగా పరిపాలన చేయు నాయకులను ఎన్నుకుని ఓట్లు వేయటం వలన ప్రభుత్వంలో మార్పు జరుగును. విద్య, వైద్యము, సాంకేతిక, క్రీడారంగం, పర్యాటకరంగం, సంగీత, సాహిత్య, కళారంగంలలో అభివృద్ధి సాధించెదరు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఒడిదొడుకులు ఉండును. ప్రజలలో భక్తిభావన పెంపొందును, పర్వదినములలో దేవాలయములు జనసందోహముతోనిండియుండును. దేవాలయులు అభివృద్ధి చేందును, పాత దేవాలయములు, మూలనపడినవి వెలుగులోనికి వచ్చును. అన్నిశాఖల వారు సమర్ధవంతంగా పనిచేయుదురు. ధరలు పెరుగులవలన వాటిని అదుపులోనికి తీసుకురావటానికి చాలా కష్టపడవలసిఉండును. మాదకద్రవ్యములకు,మత్తుపదార్థములకు,చెడువ్యసనములకు ప్రేమ వ్యవహారములకు ఎక్కువమందిలోనగుట జరుగును. అగ్నిప్రమాదములు, రైల్వే, షిప్పింగ్, వాహనములకు నష్టం వాటిల్లును. స్త్రీలకు రక్షణ ఏర్పడును, అన్నిరంగములలలోను అభివృద్ధిని సాధించెదరు. ఉద్యోగములు చేయుటట, పెద్ద పదవులలో యుండుట జరుగును. రక్షణశాఖ, కోర్టులు సక్రమముగా పనిచేయును, యుద్ధ వాతావరణము ఏర్పడినా శత్రుసైన్యమును ఎదుర్కొనుటజరుగును. సర్పములు జనసంచారం లోనికి వచ్చుట వలన ప్రజలు భయాందోళనలకు లోనవుదురు. సశుపాలకుడు యముడు అగుట చేత సామాన్య వర్షములు, పాడిపంటలు తక్కువగుట, పశువులకు రోగబాధలు, పశునష్టము కలుగును. పశువులను మేపువారు, బంధించువాడు, విడిపెట్టువాడు బలరాముడు అగుటచేత పాడిపంటలు, పశుగ్రాసమునకు లోటుయుండదు. క్షేమారోగ్యము, శుభాశుభ మిశ్రమఫలములుగా యుండును. ధరలు హెచ్చుతగ్గులుగాయుండును. రవి ఆరుద్ర నక్షత్ర ప్రవేశము ది.22-6-2024 జ్యేష్ఠ బహుళ పాడ్యమి శనివారం ఉదయం గ.8'29ని.లకు అగుట వలన శుభము. పంటలు వృద్ధి, మానసిక సమస్యలు, భయోత్పాతములు కలుగును. ఈ ఏడాది కుజుడు రాజు అగుటచేతను మధ్యమ వర్షములు కురియును, పంటలు పండును. రాజకీయ కల్లోలములు, చోర,రోగ,శస్త్రాస్త్ర భయములు, దుర్మార్గములు, ప్రాణహాని, ఆకలిబాధలు కలుగును. ఈ ఏడాది శని కుంభరాశియందు సంచరించుటచే కుంచు వేశ్యహస్తము నందు యుండుటవలన సస్యానుకూల వర్షములు, పాడిపండలు సమృద్ధిగానుండి ప్రజలు సౌఖ్యములను పొందుదురు. ధాన్యాదుల ధరలు తగ్గను.

## నక్షత్ర రీత్యా సంవత్సర ఫలములు

**అశ్వని, పుష్యమి, స్వాతి, అభిజిత్** : ఆయుర్దాయము పెరుగును. **భరణి, ఆశ్లేష, విశాఖ, శ్రవణం** : ధనాదాయం, స్థిరాస్తులు పెరుగుట
**కృత్తిక, మఖ, అనూరాధ, ధనిష్ఠ** : సమస్యలు, మనోవిచారము. **రోహిణి, పుబ్బ, జ్యేష్ఠ, శతభిషం**: గౌరవమర్యాదలు, సన్మానములు
**మృగశిర, ఉత్తర, మూల, పూర్వాభాద్ర**: గాయములు, ప్రమాదములు. **ఆరుద్ర,హస్త,పూర్వాషాడ,ఉత్తరాభాద్ర**: వస్త్రాభరణాలు, వాహనయోగం
**పునర్వసు, చిత్త, ఉత్తరాషాడ, రేవతి** : అనారోగ్యం, వ్యాధులు, వైద్యం కోసం ఆసుపత్రుల వెంట తిరగటం



# సంవత్సర ఫలిత సారాంశము

అస్మిన్దేశే లోక వ్యవహారత: చాంద్రమాన వశాదయం. క్రోధి నామ సంవత్సర: భారస్పత్యమానేన కాశీ ప్రాంత నలనామ సంవత్సర: ప్రభావాది 60 సంవత్సరములలో 38వది క్రోధి సంవత్సరము. అరిషడ్వర్గాలలో ఒకటైన క్రోధము ఇతరులకు అసహనాన్ని కలిగించేది, కోప స్వభావాన్ని పీల్చేది ఈ సంవత్సరం క్రోధి నామ సంవత్సరం. ఒక యుగమునకు 5 సంవత్సరముల చొప్పున 60 సంవత్సరములను 12 యుగములుగా విభజిస్తే క్రోధి నామ సంవత్సరము 8వ యుగమున మూడవది ఇడావత్సర నామకం కలది అనలదేవతాకమైనది. ఈ క్రోధి నామ సంవత్సరమునకు అధిపతి శనైశ్చరుడు. అదిదేవతా ప్రత్యదిదేవతా సహితముగా నియమపూర్వకముగా పూజిస్తే శుభ ఫలితాలు కలుగుతాయి. గ్రహ దేవతా భౌతిక తత్వాన్ని తెలియజేస్తే, అధి దేవతా గ్రహము యొక్క ప్రవృత్తిని, ప్రత్యది దేవతా, గ్రహదేవత యొక్క ప్రభావాన్ని ఉన్నత స్థాయిలో సత్ఫలితాలను ఇచ్చేటట్లు చేస్తుంది. ఆయుర్దాయం కల్పించటం, సత్యం, ధర్మాలను పరిరక్షించటం, క్రమశిక్షణారాహిత్యానికి, నేరాలకు బంధన యోగాన్ని కల్పించటం, దోషులకు శిక్షలు విధించటం, న్యాయ వ్యవస్థ, న్యాయపాలన చేయటం తత్సంబంధ అధికారాలు, కృషి, నీచ జీవనం, నల్లని ధాన్యాలు, హీన విద్య, జీవనోపాయం, జైలు, న్యాయపాలనం, అనాచారం, దుష్ప్రవర్తన ఈ విషయాలను ప్రభావతం చేసే కారకత్వాలున్న శని వర్ష జగల్లగ్నమైన ధనూరాశికి ఉపచయ స్థానమందు ఉండుట వలన దేశమున ప్రయోజనకారియగు ఫలితములనీయును. శ్రీక్రోధినామసంవత్సరంలో మే1 నుండి వృషభంలో గురుని సంచార ప్రభావం దేశ ఆర్థికస్థిరత్వాన్ని, మేధో సంపద వృద్ధిని తెలియజేస్తుంది. అనేక రకములైన ఆర్థిక వనరులను పెంచి సుసంపన్నం చేసి సుస్థిరత్వాన్ని కలిగిస్తుంది. దేశంలో వర్షాలు తక్కువ. కూరగాయలు, ఆహార ధాన్యాలు ఎక్కువ ధరలు పలుకును. పలు ప్రాంతాల్లో, పరిశ్రమలు, గిడ్డంగులు అగ్ని ప్రమాదాలకు లోనయ్యే అవకాశం ఉంది. వర్షలగ్నము ధనుస్సు గురుడు అధిపతి. గురుని కోణాధిపత్యంచే శుభుడు, లగ్నమునకు శుభగురుని వీక్షణ, గురుడు, భాగ్య రాశియైన మేషరాశియందు ఉభయ కేంద్రాదిపతి అయిన బుధునితో కలయిక కేంద్ర కోణాధిపతుల కలయిక శుభయోగమగుటచే రాజయోగము. ద్వితీయాధిపతి శని పంచమ వ్యయాధిపతియగు కుజునితో తృతీయమందు సమాగమము, దేశమున అధిక ధనవ్యయము, ప్రజలు ఖర్చులకు వెనకాడుకుండుట, అధిక ఖర్చులతో జీవనం భారమగుట అయిననూ ఆనందం పొందుట. ధైర్యముగా వ్యవహరించి కార్యోన్ముఖులగుట. లక్ష్యసాధన చేయుటకు కారక గ్రహములైన కుజ, శనులు తృతీయస్థానమందు సమాగమం విశేషం. ఇది అనుకూలమైన ఫలితాలను ఇస్తుంది. కార్యభారాన్ని వహించి ధైర్యంగా నిర్దిష్ట లక్ష్యాలను సాధించగల సామర్ధ్యాలను కలిగియుంటారు. గతేడాది కంటే దేశంలో విద్యాసంస్థల పనితీరు, ప్రతిభా సూచికల వృద్ధి కనపడుతుంది. దేశంలో కొత్త రసాయనికశాలలను, పరిశోధనాకేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి.

పంచమ స్థానమందు లగ్నాధిపతి గురుడు మరియు ఉభయకేంద్రాధిపత్యంచే పాపి అయిన బుధుడు ఈ స్థానానికి శనైశ్చరుని దృష్టి కేంద్ర కోణాధిపతుల కలయిక రాజయోగాన్ని తెలియజేస్తుంది. విద్యాసంస్థల వృద్ధి ఈ సంస్థలపై ప్రభుత్వ అజమాయిషీ, నియంత్రణ, శ్రద్ధ, శిశు సంక్షేమం, పాలకుల మానసికస్థితి బాగుంటుంది. అరాచకాలకు అడ్డుకట్టవేస్తారు. పర్వతాలు, అడవుల రక్షణకు తగిన చర్యలు తీసుకుంటారు. రక్షణ నిల్వలు పెరుగుతాయి. పరిశోధనారంగ సంస్థల కృషి విశేషంగా ఉంటుంది. ప్రజారోగ్యం కనీసస్థాయిలో సామాన్యంగా ఉంటుంది. ఔషదములు, వైద్యంఖరీదగుట, వైద్యవిధానాలపై ప్రభుత్వసంస్థల అజమాయిషీ లోపించటం జరుగును. దేశ ఆరోగ్య విధానంపై శ్రద్ధ అవసరం. వర్ష జగల్లగ్నములయందు కుంభరాశియందు కుజ,శనుల సమాగమము దేశమందు స్ఫోటకము మొదలగు భయంకర అంటు-వ్యాధులు వచ్చు అవకాశము కలదు. ఇతర దేశాలతో మెరుగైన సంబంధాలు ఉంటాయి. విదేశీ దౌత్య సంబంధ విషయాలలోనూ మనదేశం చొరవచూపి ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా ఉంటుంది. ఆర్థికనేరాలు కనీసస్థాయికి వస్తాయి. వైవాహిక వ్యవస్థ గతంకంటే మెరుగవుతుంది. మతపరమైన దీర్ఘకాలిక ప్రణాళికలను ప్రభుత్వాలు ఆచరిస్తాయి. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజాభీష్టానికి తగినట్లుగా ఉంటాయి. దేశ సార్వభౌమాధికారం విషయంలో రాజీ ఉండదు. ప్రజలు సంస్కృతి, కట్టుబాట్లకు దేశీయమైన సంస్కృతి పునరుద్ధరించడటం మొదలగు విధానాలకు ప్రాధాన్యత ఇస్తారు. సైబర్ సంబంధ నేరాలు ఎక్కువ అవకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటారు. అంతర్గత శత్రువులైన ఉగ్రవాదులు, ఆర్థిక నేరగాళ్ల పాత్ర కనీస స్థాయిలో ఉంటుంది. సరిహద్దు వద్ద చర్య, ప్రతిచర్యలు, కవ్వింపు చర్యలు యుద్ధ వాతావరణాన్ని తలపిస్తుంది. దేశంలో నేరాలు, హత్యలు తగ్గుముఖం పడతాయి. షేర్ల మార్కెట్ తరచూ పతనం అవుతూ ఉంటుంది. రవాణారంగం, రైల్వే, వైమానిక సేవల ద్వారానూ ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది. పన్నుల రూపంలోనూ, వైజ్ఞానిక పరంగానూ, పరిశోధనా రంగం ద్వారానూ, ఔషద కంపెనీల ద్వారానూ ఆదాయపు పన్ను, స్థిరాస్థిపన్ను మొదలగు పన్నుల రూపంలోనూ ఇబ్బడిముబ్బడిగా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ఔషద ఉత్పత్తి కర్మాగారాలలో, రసాయనిక కర్మాగారాలలో అగ్నిప్రమాదాలు వచ్చే అవకాశం ఉంది. డిశంబర్, జనవరి, ఫిబ్రవరి నెలలో ప్రజలకు శీతలవాయు ప్రభావం వలన కంఠము, ముఖ సంబంధ అనారోగ్యముల భయం ఉంటుంది.








తెలుగు వారి తొలి పండుగ ఉగాది.
ఈ ఉగాది నుండి మీరు అన్ని రంగాలలో
విజయపథాన పయనించాలని ఆకాంక్షిస్తూ...
అందరికీ శ్రీ క్రోధినామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
పాకనాటి రమాదేవి
పెన్నా-కృష్ణా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు
జనసేన పార్టీ వీర మహిళ విభాగం




ఉగాది
శుభాకాంక్షలు
VOTE FOR
GLASS
టీడీపీ-బీజేపీ బలపరిచిన
జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి.
శ్రీ వల్లభనేని బాలశౌరి

కమ్మరి, కంసాలి, బంగారం పనివారలకు, వంటల పని చేయువారలకును కష్టములు తప్పవని తోచుచున్నది. పశువులకు పీడలు కలుగునని తెలియచున్నది. ప్రజలకు శస్త్రముల వలన భయము, రోగ భయము కలుగును. పసుపు, ఎరుపు పుష్పములు వృద్ధి చెందును. అక్టోబర్ 9వ తేదీ నుండి నవంబర్ 15మధ్య వరుసగా గురు,శనుల వక్రం. డిశంబర్ 6నుండి ఫిబ్రవరి4 మధ్య తదుపరి మార్చి15 లగాయితు సరిహద్దు వాతావరణం ఉధృక్తంగా ఉంటుంది. వృషభరాశియందు గురుని సంచారఫలమును పరిశీలించిన దేశ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతను సాధిస్తుంది. మేధావుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దేశానికి ప్రయోజనం చేకూరుతుంది. శని శతభిష నక్షత్రమునందు సంచరించుటచే రాజమంత్రులకు, ప్రభుత్వ సలహాదారులకు, కవులకు వైద్యులకు హాని కలిగించును. పూర్వాభాద్ర నక్షత్రమున శనిసంచారము తమిళనాడు ప్రాంతంవారికి, నీతిమంతులకు హాని కలిగించును. శని కుంభరాశియందు సంచారంచే వర్షాభావం, రాజ భయము, సస్య హాని, ప్రజా క్షయము కలుగును. బెంగాల్, కాశ్మీరం, ఒడిస్సా రాష్ట్రములయందు, పకృతి విపత్తుల వలనను, రాజకీయపరమైన సంక్షోభం ఎదుర్కొంటాయి. శ్రీనివాసుని పాదపద్మాలచెంత శిరస్సులను ఉంచి అర్పణభావంతో ఉండటం ద్వారా గంగా స్నాన విశేష పుణ్యఫలాలను పొందువారలై బ్రహ్మమహేశ్వరులచే అర్చింపబడే శ్రీమద్వెంకటేశ్వరుని పాదపద్మాలను సేవించువారలు రుచిరమైన శ్రేయస్సును, సౌఖ్యములను ఈ ఏడాది లోని దుష్ఫలితములను అధిగమించి రక్షణపొందెదరుగాక. జగద్గురువైన శ్రీకృష్ణ భగవానుడు లోకానికి వెలుగునిచ్చే సూర్య భగవానుడు కలియుగదైవం శ్రీనివాసుడు లోకమునకు శాంతి సౌభాగ్యము, రక్షణ, సన్మార్గములను కలిగింతురు గాక.

## వ్యాపారములకు శుభాశుభములు

**సాధారణముగా వర్తకమునకు:** 4,9,14 తిథులు, మంగళవారం, కుంభలగ్నం పనికిరావు. అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరాషాడ, హస్త, చిత్త, అనూరాధ, రేవతి నక్షత్రములు, శుక్రవారం, చంద్రుడు లగ్నాధిపతిగా ఉండి 3,11 స్థానాలలో పాపగ్రహాలు, పాప వీక్షణలు లేని లగ్నంలో ప్రారంభించాలి. కానీ కొన్ని రకాలైన వ్యాపారాలకు కొన్ని ప్రత్యేక శుభ వేళలు ఉంటాయి. వాటిని ఈ దిగువ ఇస్తున్నాము గమనించగలరు.

**బట్టల దుకాణములకు:** 2,3,5,7,10 తిథులు, ఆది, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, పునర్వసు, ఉత్తరాషాడ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణ, ధను, శతభిష, రేవతి నక్షత్రములు శ్రేష్ఠము.

**పండ్ల వ్యాపారములకు:** 2,3,5,7,10 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి,మృగశిర,పునర్వసు,పుష్య,ఉత్తర,హస్త,చిత్త,స్వాతి,శ్రవణ, ధను, పూర్వాభాద్ర ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు శ్రేష్ఠము.

**వెండి. బంగారం దుకాణములకు:** 2,3,5,7,10 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, పునర్వసు,పుష్యమి,హస్త, చిత్త, స్వాతి, ఉత్తరాషాడ అనూరాధ, శ్రవణ, ధను, శతభిషం, రేవతి నక్షత్రములు శ్రేష్ఠము.

**మద్యం దుకాణములకు:** 2,3,5,7,10,11,15 తిథులు, మంగళ, శని, ఆదివారములు, భరణి,ఆరుద్ర,ఆశ్లేష,మఖ,పూర్వాషాడ,జ్యేష్ఠ,మూల, శతభిష నక్షత్రములు శ్రేష్ఠము. మేష, వృషభ, తుల, ధను, మకర, కుంభ మీన లగ్నములు మంచివి.

**స్టేషనరీ దుకాణములకు:** 2,3,5,7,10 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగశిర, హస్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాడ, శ్రవణ, శతభిష, పూర్వా-భాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు శ్రేష్ఠము.

**రైస్ మిల్ లకు:** 2,3,5,7,10 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరాత్రయం, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రావణం, రేవతి నక్షత్రములు శ్రేష్ఠము. చతుర్దాష్టమ శుద్ధి గల స్థిర లగ్నములు లాభము.

**హొటల్ వ్యాపారములకు:** 2,3,5,7,10 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తరాత్రయం, హస్త స్వాతి, అనూరాధ, శ్రవణా, ధను, శతభిషం, రేవతి నక్షత్రములు తృతీయ శుద్ధిగల శుభలగ్నము ఉత్తమం.

**చిట్‌ఫండ్స్‌కు:** 2,5,7,10,11 తిథులు, బుధ, గురువారములు, అశ్విని, రోహిణి, మృగశిర, ఉత్తరాత్రయం, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి నక్షత్రములు సప్తమమందు బలీయమైన శుభగ్రహమున్న వృషభం, మిథునం, కర్కాటకం, తుల, ధను, మీన లగ్నాలు శ్రేష్ఠం.

**సినిమా వ్యాపారములకు:** 2,3,5,7,10,11,13,15 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని,రోహిణి,మృగశిర,పునర్వసు,పుష్యమి, ఉత్తర, స్వాతి, అనూరాధ ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు సప్తమ శుద్ధి కలిగి శుక్రుడు బలముగా ఉన్న లగ్నమునందున్న లాభము, శని బలముగానుండవలెనని మరియొక మతము.

**మోటార్ వాహనాల వ్యాపారాలకు:** 2,3,5,7,10 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని,రోహిణి,మృగశిర,పునర్వసు,పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణ, ధను, శతభిష, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు శుభ తారలు చూడవలెను






అభిరుచి క్యాటరింగ్

వివాహాది శుభకార్యాలకు మరియు అన్నిరకాల ఫంక్షన్లకు
వెజిటేరియన్ & నాన్‌వెజిటేరియన్ వంటకాలు శుచిగా,
రుచికరంగా ఆర్డర్లపై ఉమ్మడి గుంటూరు, కృష్ణా మరియు
ప్రకాశం జిల్లాలో ఎక్కడికైనా సప్లయి చేయబడును.

సంప్ర: బి.ఉదయ్‌కుమార్, పెదకాకాని, గుంటూరు
ఫోన్స్: 92 9675 9675, 9226 234 234

Karthikeya
EDU SERVICES
FULFIL UR DREAMS

# Karthikeya Edu Services

GUNTUR ✱ VIJAYAWADA ✱ ELURU

# M.B.B.S @ ABROAD

## CHINA, PHILIPPINES
## KAZAKHSTAN, CENTRAL AMERICA

**Our Services: Councelling**
**Selection of Right University**
**VISA Processing**
**Airport Pick-Up**
**Allotment of Hostel**
**Assistance to the Parents**
**Tracking the Student Acadamics**
**MCI/USMLE Coaching**
**Career Guidence after Medicine**



**Director**
**K.Srinivasa Rao**
Masters in Medical Microbiology
Kasturba Medical College, Manipal
Guest Faculty in
North Sichuan Medical College
HUBEI College, China

**4/14 Brodipeta, Singapore Plaza,4th Floor**
**Beside Swagath Hotel, GUNTUR-2.**
**Call: 91+7989053584, 91+9160242585**
*www.karthikeyaeduservices.com*


గురువు మాత్రమే విద్యార్థులకు దిశా నిర్దేశం చేయగలరు

# ఈ ఏడాది దేశంలో, తెలుగు రాష్ట్రాలలో జరుగు విశేషాలు



**ఏప్రియల్ 9 నుండి జూన్ 30 వరకు :-** ఈసమయాన మీనరాశిలో కుజరాహువులు, శుక్రరాహువులు కలిసినందున ప్రారంభంలో కుంభరాశిలో కుజశనులు కలిసిఉన్నందున పరిస్థితులు అంతగా అనుకూలించవు. అనేక దుస్సంఘటనలు జరుగును. వేసవికాలం అగుటచేట దేశమంతటా ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉంటాయి. ఉత్తరాది రాష్ట్రములయందు 50 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అగును. కేంద్రంలో జరుగు ఎన్నికలయందుఅధికారపార్టీవారు అధికారం నిలబెట్టుకొనును. ఊహించని పరిణామాలు జరుగును. ఈసమయాన వడదెబ్బ, గ్రీష్మతాపం వలన జననష్టం దేశంలోనూ, తెలుగు రాష్ట్రములయందు భారీ అగ్ని ప్రమాదాలు జరిగి ధన, జన నష్టం అధికంగా ఉండే అవకాశం ఉంది. త్రాగునీటికి అంతగా ఇబ్బందిఉండదు. సాయంకాల సమయాన గాలి దుమారాలు చెలరేగి పండ్ల తోటలకు నష్టం కలుగును. కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ చిరుజల్లులు కురియును. నైఋతి రుతుపవనాలు సరైన సమయానికి వచ్చినా, వర్షములు కురియుటఆకాశంలో వింతైన సంఘటనలు జరుగును. శాటిలైట్ వ్యవస్థలో లోపం వలన ప్రపంచంఅంతటా కొన్నిరకాల సేవలు 2రోజులు నిలిచిపోవును. ప్రపంచదేశాలన్నింటిలో ఆర్థికమాంద్యం ఏర్పడినా కానీ మనదేశంలో అంతగా ఇబ్బందులు ఉండవు. ఈకాలంలో సినీ పరిశ్రమ బాగుండును. మాజీ కేంద్ర ఉపప్రధానులకు, సినీ, సాహిత్య,కళా, రాజకీయరంగాల్లో ఉన్నవారికి అరిష్టాలు. భారతదేశంలో అంతరిక్ష ప్రయోగములు విజయవంతమగును క్రీడారంగంలో భారతదేశమునకు అనేక విజయములులభించును. క్రికెట్నందేగాక ఇతర క్రీడలయందు మంచి ప్రతిభను ప్రదర్శించెదరు. ఈ కాలంలో గురు,శుక్రమౌఢ్యములు ఏకకాలమునందు వచ్చుటచే వ్యాపారాలు అంతగా అనుకూలించవు. చిరువ్యాపారులకు నష్టం. షేర్ మార్కెట్ ఒడిదుడుకులకు గురైనా చివరిలో పుంజుకుంటుంది.

**జులై 1నుండి సెప్టెంబర్ 30వరకు :-** ఈసమయాన ద్వి,త్రిగ్రహ యోగములు శనికేతువుల మధ్య గ్రహములన్నీ ఉండుటచేత ప్రతీ గ్రహమునకు షష్ఠాష్టకము,సమసప్తకములు ఉండుట వలన పాలకులకు ప్రతిరోజూ ఏదో ఒక సమస్య ఉంటుంది. పరిపాలన సజావుగా ముందుకు సాగదు. సరిహద్దు దేశములతో యుద్ధవాతావరణంఉంటుంది. పశ్చిమాసియా దేశములయందు కూడా యుద్ధవాతావరణం ఉంటుంది. పంటలకు నూతనతెగుళ్లు వచ్చును. మందులులేక దిగుబడులుతగ్గి రైతులు అధికంగానష్టపోవుదురు. రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురియును. వాగులు, వంకలు, కృష్ణా, గోదావరి, తుంగ భద్ర, పెన్నా మిగిలిన నదులు పొంగి ప్రవహించును.ఈ కాలంలో జలాశయంలు పూర్తిగా నిండును. కొన్నిచోట్ల ప్రమాదసూచికలు దాటి ప్రవహించును. ముంబాయి,హైదరాబాద్ వంటి నగరాలు నీటమునుగును. 2,3 రోజులు వర్షాలు ఉండుటచే కొన్నిచోట్ల ప్రజాజీవనం స్తంభించును. ఈ సమయాన కూడా అల్పపీడనములు తుఫాన్లుగా మారి అధికనష్టం కలిగించును. ఉత్తరాంధ్ర, ఒడిస్సా, కేరళ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రములకు అనేక నష్టములుకలుగును ఒడిస్సా, పశ్చిమబెంగాల్ మధ్య తీరాన్ని దాటుటచే ఆ ప్రాంతాలవారికి అత్యధికంగా నష్టం కలుగును. ప్రభుత్వంవారు సరైన సమయంలో సహాయకచర్యలు తీసుకుంటారు. ఈ సమయాన అగ్నిప్రమాదాలు జరిగి అధిక ధన, ప్రాణనష్టం జరుగును. పర్వత ప్రాంతాలయందు అధిక వర్షాల వలన హిమాచల్ప్రదేశ, ఉత్తరాఖండ్, అస్సాం రాష్ట్రములయందు కొండచరియలు విరిగిపడును, రహదారులు మూతపడును. ఈశాన్య దేశాలయందు, నేపాల్, పాకిస్తాన్ దేశాలలో భూకంపములు వచ్చును. రిక్టర్స్కేల్పై 6,5 దాటి ఉంటుంది. క్రీడలయందు మంచి విజయాలు వచ్చును. అంతరిక్షపరిశోధనలు విజయవంతం అగును. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రాంతాలలోభూకంపములు వచ్చును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యోన్యతతోనుందురు. కేంద్రం ప్రవేశపెట్టే నూతన బిల్లులకు కీలకంగా మద్దతు ఇచ్చెదరు. కొన్ని వర్గాలవారు సమ్మెలు చేయుదురు.






నూతనంగా ప్రారంభించిన మా టివి4 నందు పనిచేయుటకు జిల్లా ఇంఛార్జిలు, నియోజకవర్గ ఇంఛార్జిలు కావలెను.
ఆసక్తి కలవారుమీ వివరాలను వాట్సప్ ద్వారా (9177 972 666) లేదా tv4indiatelugu@gmail.com కు పంపగలరు

**అక్టోబర్ 1నుండి డిశెంబర్ 31వరకు :-** ఈసమయాన కూడా గ్రహస్థితులు అనుకూలంగా లేవు. కర్కాటకరాశిలో కుజస్థంభనము శని,కుజులకు షష్ఠాష్టకముల వలన పరిస్థితులు అనుకూలించవు. వ్యాపారములు కూడా అంతగా సాగవు. ప్రభుత్వములు నూతన చట్టములు తీసుకు వచ్చుటచేత కొన్నివర్గాలవారు సమ్మెలు చేయుదురు. షేర్ మార్కెట్ బాగుండును. కొన్నిరకాల కూరగాయల ధరలు ఆకాశాన్నంటును. బంగారం & వెండి ధరలు స్వల్పంగా తగ్గి మరలా పెరుగును. విహార యాత్రలలో అపశ్రుతులు. గోదావరి, సముద్రలయందు నీట మునిగిపోవుదురు. ఒక ముఖ్యమైన సమస్య పాలకులను చాలా ఇబ్బందులకు గురిచేయును. ఐఏయస్, ఐపియస్ అధికారుల బదిలీలు అనివార్యమగును. పెద్ద అధికారులు కొన్ని వివాదముల యందు చిక్కుకుంటారు. పాలకులకు కోర్టు తీర్పులు అనుకూలంగా వచ్చును. సినిమా పరిశ్రమ బాగుంటుంది. రైతులకు సంబందించి కొత్తపథకం ప్రవేశపెట్టుదురు.

అల్ప పీడనం, తుఫాను ప్రమాదాలు కలవు. తమిళనాడు, కేరళ, దక్షిణ ఆంధ్రప్రదేశ్ నందు విశేషమైన గాలులు,వర్షాలు కురుస్తాయి తీర ప్రాంత వాసులు నిరాశ్రయులగుదురు. తమిళనాడు, కేరళ రాష్ట్రములయందు కుండపోత వర్షాలు కురియును. పాఠశాలలకు సెలవులు ఇస్తారు. ప్రఖ్యాతినొందిన సాహిత్య, రాజకీయ, సినీ ప్రముఖులకు అరిష్టం. దసరా ఉత్సవాలు మహా వైభవంగా దేశమంతటా జరుగును. కొన్ని దేవాలయాల యందు అపశ్రుతులు దొర్లును. కొన్నికుటుంబాలలో తగాదాలు పెరిగి హత్యలకు దారితీయును. పెద్ద కంపెనీల షేర్లు బాగా పెరుగును. పేరొందిన కొన్ని సంస్థలు మూతబడును. సరిహద్దు దేశములలో తగాదాలు, యుద్ధభయము కలుగును. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఊహించనిఘటనలు జరుగును.

**2025 జనవరి 1నుండి మార్చి 29వరకు. :-** ఈసమయాన శని, శుక్రుల కలయిన శుక్ర, రాహువుల కలయిక త్రిగ్రహ, చాతుర్గ్రహ కూటముల వలన ప్రశాంత వాతావరణం ఉండదు. దేశ రాజధాని నగరంలో ఊహించని సంఘటనలు జరుగును. ఉగ్రవాద చర్యలు పెరుగును. ఈ సమయాన కూడా వాహన ప్రమాదాలు రికార్డు స్థాయిలో ఉండును. సంక్రాంతి మహోత్సవములు వైభవోపేతంగా జరుగును. కొన్ని గ్రామాలలో ముఠా కక్షలు పెరిగి దాడులకు దారితీయును. ప్రయాగరాజ్(అలహాబాద్)లో జరిగే కుంభమేళా ఉత్సవాలు మహావైభవంగా జరుగును. కోట్లాదిమంది ప్రజలు హాజరగుదురు కొన్ని అపశ్రుతులు జరిగినా కూడా రికార్డు నెలకొల్పెదరు. ప్రభుత్వాల ఏర్పాట్లు చాలా గొప్పగా ఉండుటచే ప్రజల మన్ననలు పొందెదరు. ఘాట్ రోడ్లలో ప్రమాదాలు జరుగును.

నూతన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టెదరు. షేర్ మార్కెట్ ఉత్సాహంగా ఉంటుంది. వ్యాపారములు బాగా జరుగును. రికార్డుస్థాయిలో పన్నులు వసూళ్లు అగును. బంగారం, వెండి ధరలు పెరుగును. ఉత్తరాది రాష్ట్రములలో చలి తీవ్రత తగ్గుముఖం పట్టును. ప్రఖ్యాతి వహించిన సినీ, రాజకీయ, సాహిత్య రంగం వారికి అరిష్టం. పశ్చిమాసియా దేశాలలో యుద్ధ వాతావరణం ఉంటుంది. రైలు, విమాన ప్రమాదాలు జరగటానికి ఆస్కారం ఉంటుంది. ఈశాన్య రాష్ట్రములలో ఊహించని సంఘటనలు జరుగుట చేత కర్ఫ్యూ విధించెదరు. రాజకీయ నాయకులకు కోర్టు తీర్పులు వ్యతిరేకంగా వచ్చుటచేత అనుకోని అవాంఛనీయ ఘటనలు జరగటానికి ఆస్కారం ఉంది. మార్చి 10వ తేదీ తర్వాత అగ్ని ప్రమాదాల వలన జన నష్టం, ధన నష్టం అధికంగా ఉంటుంది. నిర్మాణంలో ఉన్న కొన్ని భవంతులు కూలిపోవుట చేత నష్టం అధికంగా ఉండును. దిగ్భ్రాంతి కలిగించే అనేకానేక సంఘటలను జరుగును. ఫిలిప్పీన్స్‌లో భూకంప ప్రమాదాలు వచ్చును. అధికారుల బదిలీలు కొన్ని వివాదాస్పదం అగును.




మిత్రులు మరియు
శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధి నామ
సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
Ede Murali Krishna
Architect & Builder
Sai Greeshma
Constructions
5-41-7, Flat No. GF-1, Rajyalakshmi Saradha Nivas,
Behind Guravaiah College, 6/7, Brodipet, GUNTUR.
Tel. 0863 - 2246459, 94401 72769, 9177770077
<murali.arc_krishna@yahoo.com>

# ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసినవి

**మూఢము**: గురు,శుక్ర గ్రహములు రవితో కలిసి ఉండే వేళను మూఢము అందురు ఈకాలములో వారు శుభఫలాలను ఇవ్వరు. కావున వివాహాది శుభకార్యములు చేయరాదు ఆశ్లేషాది గండ నక్షత్రములకు శాంతిహోమజపఅభిషేకములు మాత్రమే చేయాలి.

**గోధూళికా మహూర్తం**: సూర్యుడున్న మహూర్తం నుండి 7వది గోధూళికము అనబడును. మేతకు వెళ్లిన గోవులు మరలి వచ్చే సూర్యాస్తమయ పూర్వ వేళ అన్ని ప్రయాణాలకు మంచి సమయం.

**వివిధ యాత్రలకు**: స్త్రీ యాత్రకు వృషభ, కన్యా, మిథున రాశులు. గో యాత్రకు తుల, వృషభ, మేష, సింహ, మకర లగ్నములు. ధనార్థులకు కుంభ, కర్కాటక, మీన మకర రాశులు. యుద్ధ యాత్రకు వృషభ, సింహ, ధనుర్మేష లగ్నములు జయప్రదం

**తిథి సంధి**: అమావాస్యకు, శుద్ధ పాడ్యమికి నడుమ పంచమి, షష్ఠిల మధ్య దశమి, ఏకాదశుల నడుమ 4 ఘడియల కాలం తిథి సంధి.

**నక్షత్ర సంధి**: రేవతి-అశ్వనిల మధ్య, ఆశ్లేష-మఖ నడుమ, జ్యేష్ఠ-మూల నక్షత్రాల మధ్యనూ 4 ఘడియల కాలం నక్షత్ర సంధి.

**లగ్న సంధి**: మీన-మేషములు, కర్కాటక-సింహములు, వృశ్చిక-ధనుస్సుల నడుమ ఒక ఘడియ లగ్న సంధి అంటారు.

**కనుమలు**: మరణం, శవ దహనం, సపిండీకరణం, జాతర, సంక్రమణం, గ్రహణం జరిగిన మరుసటి రోజును కనుమ అంటారు.

**నిషిద్ధ నవమి త్రయం**: ఏదైనా ఒక ప్రయాణం చేసిన 9వ రోజును కానీ, ఆ తిథికి 9వ తిథికి కానీ ప్రవేశం చేయరాదు. ప్రవేశించిననాటి 9వ నాడు గానీ, 9వ తిథిన కానీ అటునుండి బయలుదేరరాదు. వీటినే ప్రయాణ నవమి, ప్రవేశ నవమి, ప్రత్యక్ష నవమి అంటారు. ఈ మూడు నవములు నిషిద్ధములు.

**సిద్ధ యోగములు**: శుక్రవారం 1,6,11 తిథులు, బుధవారం 2,7,12 తిథులు, మంగళవారం 3,8,13 తిథులు, శనివారం 4,9,14 తిథులు, గురువారం 5,10,15తిథులు వీటిని సిద్ధి యోగములంటారు.

**అధికమాసము**: సూర్యుడు నెలకు 1 రాశి చొప్పున సంవత్సరమునకు 12 రాశులలో సంచరించును. ఆయన యొక్క రాశి ప్రవేశమునకే సంక్రమణమని పేరు. అలా సూర్య సంక్రమణం జరుగని శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు మాసం అధికమాసంగా చెప్పబడుచున్నది.

**పక్షచ్ఛిద్ర తిథులు**: 4,6,8,9,12,14 తిథులు.

**క్షయ మాసము**: చాంద్రమాసమందలి ఏ మాసమున సూర్యుడు రెండు రాశులలో ప్రవేశించునో ఆ మాసమును క్షయమాసమందురు.

**శూన్య మాసము**: సూర్యుడు మీనంలో ఉన్న చైత్రం, మిథునంలో ఉన్నఆషాడం, కన్యలో ఉన్న భాద్రపదం, ధనుస్సులో ఉన్న పుష్యమాసంను శూన్యమాసమందురు

**త్రిస్రోష్టకం**: మార్గశిర,పుష్య,మాఘ,ఫాల్గుణం 4 మాసాల్లోనూ కృష్ణపక్షాన వచ్చే 7,8,9 తిథులతో కూడిన దినములకు త్రిస్రోష్ట-కములందురు. ఇవి అనధ్యాయములు.

**విసర్జించవలసిన వేళలు**: గ్రహణాది 7రోజులు, నక్షత్రాంత 21/2 ఘడియలు లగ్నాంత 1/2 ఘడియ, , మాసాంత 3 రోజులు, సంవత్సరాంతమున 15 రోజులు వర్జనీయాలు, శుభకార్యములు చేయరాదు.

**కర్తరిలు**: సూర్యుడు భరణి 3,4 పాదాలు సంచరించడం డొల్లుకర్తరి, పెద్దదోషంలేదు కృత్తికలో సంచరించడం అగ్ని కర్తరి. కర్తరీకాలములో చెట్లు నరకడం, కృష్యారంభం, విత్తనాలు చల్లడం, వాపీకూపతటాక గృహనిర్మాణాదులు, క్రొత్త వాహనములు వాడకము ప్రారంభించుట చేయరాదు. ఉపనయనం, వావాహ, గృహప్రవేశం, యజ్ఞాలు చేయవచ్చు

**జన్మ నక్షత్ర విధులు**: జన్మ నక్షత్రములో వ్యవసాయ, నిషేక, యజ్ఞాదులు, చెవులు కుట్టుట, అన్నప్రాశన, ఉపనయనం, భూసంపాదన, అక్షరాభ్యాసం చేయవచ్చును. గర్భాదానం, పుంసవనసీమంతాలు, ప్రయాణం, వివాహం, ఔషధసేవ, శ్రాద్ధం, క్షౌరం మొదలగునవి చేయరాదు.

**పాము జోశ్యము**: రైతు తనమానాన తనుపోతుండగా పడగఎత్తి ఆడుచున్న పాము కనబడితే పొలం బాగా పండును. చచ్చినపాము కనపడితే మరణవార్త వినును. పాము పారిపోతే ఫలితం శూన్యము.

**చుక్క ఎదురు దోషము**: శుక్రమూఢములో ప్రయాణమునే చుక్కెదురు దోషమందురు నవవధువు, గర్భిణీ బిడ్డతో కలిసి బాలింత ముగ్గురునూ శుక్రాభిముఖముగా అస్సలు ప్రయాణము చేయరాదు

**సర్వార్థ సాధన చక్రము**: ఈ దిగువ చక్రము ప్రకారము వారనక్షములున్నచో సర్వకార్యరంభములకును శుభప్రదము.

**ఆది** : అశ్విని, పుష్యమి, ఉత్తర, హస్త, మూల, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర

**సోమ** : శ్రవణం, పుష్యమి, రోహిణి, మృగశిర

**మంగళ** : అశ్విని, ఆశ్లేష, కృత్తిక, ఉత్తరాభాద్ర

**బుధ** : రోహిణీ, హస్త, మృగశిర, కృత్తిక, అనూరాధ

**గురు** : అశ్విని, పుష్యమి, రేవతి, పునర్వసు, అనూరాధ

**శుక్ర** : అశ్విని, రేవతి, పునర్వసు, అనూరాధ

**శని** : శ్రవణం, రోహిణి, స్వాతి







# మేషరాశి ఫలం

అశ్విని: 1,2,3,4, భరణి: 1,2,3,4 & కృత్తిక: 1వ పాదము

ఆదాయం-8, వ్యయం-14, రాజపూజ్యం-4, అవమానం-3



ఈ రాశివారికి మే 1నుండి సంవత్సరాంతంవరకు ద్వితీయస్థానమందు గురుడు తామ్రమూర్తిగానూ,శనైశ్చరుడు ఏడాదిమొత్తం లాభస్థానమందు లోహమూర్తిగానూ,రాహుకేతువులు ఏడాదంతా వ్యయ,షష్ఠస్థానములందు రజితమూర్తులుగానూసంచరింతురు.గోచారరీత్యా ద్వితీయస్థానమందున్న గురుడు శుభయోగకారకుడు,కుటుంబవృద్ధి, స్త్రీలకు సౌభాగ్యకరమగు వాతావరణము,పుణ్యకార్యములకుధనమువెచ్చించుట,మనస్సౌఖ్యము కలుగును. ఈ రాశివారికి ఆశావాద ధృక్పథంపెంచుకోవడం, వ్యక్తిగత విలువలను పునరిద్ధరించుకోవడం, గతంలో పోగొట్టుకున్న,నష్టపోయిన ధనాన్ని తిరిగిపొందటం, సంతానం విషయాలలో ముందంజవేయడం మొదలగు శుభపరిణామములు సంభవిస్తాయి. సంపదపెరుగుతుంది. ఉద్యోగస్తులకు శ్రమ అయిననూ వేతనపెంపు అనుకూలిస్తుంది.

ఏకాదశస్థానంలో శనిఉండుటవలన మిక్కిలి అనుకూలమైనసమయం దీర్ఘకాలంగా ఉన్న న్యాయపరమైనసమస్యలకు అనుకూల పరిష్కారం వస్తుంది. భార్యాపుత్రుల వలన సుఖము, సంతానం విషయంలో ముందంజవేయుట, శరీర ఆరోగ్యము మనోనిర్మలత ఇష్టకార్యసిద్ధి కలుగును. విదేశీవిద్యఆశించువారు ఆలస్యమైననూ సహనంగాయుండి తగిన సమయం కొరకు వేచి చూడవలసివస్తుంది. అయితే ఉన్నత విద్యా యోగమైతే కలుగుతుంది. పుత్ర సంప్రాప్తత కళత్ర సౌఖ్యము, ధనలాభము, ఇష్టార్థసిద్ధి, అధికార వృద్ధి, కుటుంబ సౌఖ్యము అనేక విధాలైన శుభపరిణామములు కలుగును. ఏకాదశస్థానమందు శని సంచారము ప్రత్యేకించి రాజకీయనాయకులకు సామాజికవిషయాల్లో చెప్పుకోదగిన విధంగా మునుపెన్నడూ లేనివిధంగా ప్రభావితంచేస్తుంది రాజకీయరంగంలో ఉన్నవారికి విజయావకాశాలు మెండుగాఉన్నాయి స్వయంవృత్తులవారికి, ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. వ్యాపారులకు అనుకూలం, దూరప్రాంతాలు తిరిగిరావాల్సి వస్తుంది. కుటుంబసభ్యుల ఖర్చులు అదుపులో ఉంచుట అందరికీ మంచిది. ఇతర దేశములకు తరచూ ప్రయాణములు కలిసి వచ్చిననూ ఆర్థిక విషయమై ముందంజ లేక వెనుకబాటును కలుగజేయును. పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత, ఉద్యోగసిద్ధి కలుగుతుంది. అశ్వినినక్షత్రం వారికి హఠాత్తుగా ఆనందకరమగుసంఘటనలు,కుటుంబంలో శుభయోగములు కార్యసిద్ధి ధనయోగములను కలుగుతుంది. భరణి నక్షత్రం వారికి అవసరానికి తగిన ధనంవస్తుంది. విద్యార్థులకు అఖండ విద్యాయోగం కృత్తిక 1వ పాదము వారికి ప్రభుత్వ అధికారుల అనుకూలత కల్గును. వీరికి'9' అదృష్ట సంఖ్య. 10,11,14,15,19,20,30 తేదీలు అనుకూలం.

ఏప్రిల్: వాక్చాతుర్యంతో సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఆర్థిక స్థితిగతులు సాధారణం. ఉద్యోగస్తులకు ఉన్నతాధికారులతో బంధాలు మెరుగవుతాయి. సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులు రాణిస్తారు.

మే: ఉన్నతస్థాయివ్యక్తులతో సన్మానం, విద్యార్థులు శ్రమతో రాణిస్తారు వృత్తివ్యాపారాలలో ఆదాయం. పర్వత, శీతలప్రాంతాలలో సంచారం, వాహన సౌఖ్యం పొందుతారు.

జూన్: హఠాత్తుగా సంభవించే పరిణామాలను ఎదుర్కొనడానికి సిద్ధం అవుతారు. తోబుట్టువులతో బంధాలు అంతంతమాత్రం. మనశ్శాంతి కరువవుతుంది. అవసరాలకు సరిపడా ధనము ఏర్పాటవుతుంది.

జులై: బంధుమిత్రులతో సత్సంబంధాలు, మోకాళ్లకు, పాదాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు జరుగుతాయి. విద్యావిషయమై ప్రభుత్వ సాయం లభిస్తుంది. విద్యాసముపార్జన చేసి ముందడుగు వేస్తారు.

ఆగస్టు: సంపాదన పెరుగుతుంది. ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుంది. స్త్రీమూలక ధనం లభిస్తుంది. శుభకార్య నిర్వహణ జరుగుతుంది. గత అనుభవాల దృష్ట్యా ముందు ముందు మంచిదిశలో అడుగు వేస్తారు.

సెప్టెంబర్: సోమరితనంవీడి కార్యోన్ముఖులవ్వాలి. శరీర ఆరోగ్యం బాగుంటుంది. తలపెట్టిన కార్యక్రమాలు పూర్తిచేస్తారు. సమాజంలో కీర్తి, గౌరవ మర్యాదలు పెరుగుతాయి. గృహమున ఆనందోత్సవాలు.

అక్టోబర్: మనోనిర్మలత, భార్యా సంతానం వలన శుభాశయములు నెరవేరుట. స్థిరాస్తుల వృద్ధి. అనేకవిధాలుగా ఆదాయం పెరగటం, సర్వకార్యములయందు అనుకూలత, గృహవాతావరణం అనుకూలం

నవంబర్: శరీర రుగ్మతలు తొలగి ఆనందం పొందే సమయం, సిరాస్థి కొనుగోలుచేసే అవకాశం. బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

డిసెంబర్: శారీరక, మానసిక వ్యథ కలుగుతుంది. ఋణభారములు, ఆర్థిక వత్తిడులు తట్టుకోలేక ఇతరత్రా అప్పులు చేసి ఇబ్బందులపాలు అయ్యే అవకాశం.

జనవరి: వృత్తివ్యాపారాలలో అనుకూలం. దూరప్రయాణాలు, ఖర్చులు తప్పవు. భూవివాదాలు పరిష్కారం అవుతాయి. బంధువుల ఇళ్లకు పరామర్శలకు వెళ్లాల్సి వస్తుంది.

ఫిబ్రవరి: వృత్తివ్యాపారాలలో ధైర్యం, ఆత్మస్థైర్యం ప్రదర్శించి లాభాలు పొందుతారు. కొత్తవ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

మార్చి: శుక్రుడు మిశ్రమ ఫలితాలు ఇస్తాడు, నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అవకాశం ఉంది. అపాయం నుండి బయటపడుతారు. సమస్యల పరిష్కారానికి రాజీపడుట మంచిది.



# క్రోధి నామ సంవత్సరంలో పండుగలు



## ఏప్రియల్ 2024

9 శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినం
13 మేష సంక్రమణం అరవ ఉగాది
17 శ్రీరామ నవమి
18 ధర్మరాజు దశమి, పాలకొల్లు శ్రీ క్షీరారామలింగేశ్వర, జనార్ధన స్వామి,అమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం
19 వాడపల్లి తీర్థం మతత్రయఏకాదశి
27 భరణీ కార్తె, సంకష్టహర చతుర్థి

## మే 2024

1 మేడే/కార్మిక దినోత్సవం శుక్ర మౌఢ్యమి ప్రారంభం నర్మదానది పుష్కరాల ప్రారంభం
4 మతత్రయ ఏకాదశి చిన్న కర్తరి ప్రారంభం
5 గురు మౌఢ్యమి ప్రారంభం
10 అక్షయ తృతీయ సింహాచలక్షేత్రంలో చందనోత్సవం
11 కృత్తికా కార్తె,పెద్దకర్తరి ప్రారంభం
14 వృషభ సంక్రమణం
18 వాసవి అమ్మవారి జయంతి
19 అన్నవరం సత్యదేవుని కళ్యాణం పేరూరు శ్రీలక్ష్మీనరసింహ స్వామి, అత్తిలి అన్నవరప్పాడు వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణములు
21 నృసింహ జయంతి
23 బుద్ధ పూర్ణిమ అన్నమాచార్య జయంతి
25 రోహిణీ కార్తె
28 కర్తరి ఆఖరు

## జూన్ 2024

1 హనుమజ్జయంతి గురుమౌఢ్యమి ఆఖరు
6 మాస శివరాత్రి
8 మృగశిర కార్తి
15 మిథున సంక్రమణం
18 రామలక్ష్మణ ద్వాదశి
22 ఏరువాక పూర్ణిమ, ఆరుద్ర కార్తి

## జులై 2024

3 కూర్మ జయంతి
4 మాస శివరాత్రి
5 వట సావిత్రి వ్రతం
6 పునర్వసు కార్తి
7 పూరిలో జగన్నాథ రథోత్సవం శుక్ర మూఢమి ఆఖరు
11 స్కంద పంచమి
17 కర్కాటక సంక్రమణం, తొలి ఏకాదశి, శయన ఏకాదశి, దక్షిణాయన పుణ్యకాలం, చాతుర్మాస్య వ్రతారంభం
19 పుష్యమి కార్తి
21 గురు పూర్ణిమ, వ్యాస పూర్ణిమ

## ఆగస్టు 2024

2 మాస శివరాత్రి
3 ఆశ్లేష కార్తి
6 మంగళ గౌరి వ్రతం
9 నాగ పంచమి, గరుడ పంచమి
15 భారత స్వాతంత్ర్య దినోత్సవం
16 వరలక్ష్మి వ్రతం
17 మఖ కార్తి, శని త్రయోదశి సింహ సంక్రమణం
19 శ్రావణ పూర్ణిమ, రాఖీ పండుగ
26 కృష్ణాష్టమి
31 శని త్రయోదశి

## సెప్టెంబర్ 2024

1 మాస శివరాత్రి
2 పొలాల అమావాస్య, పొలాంబ వ్రతం
7 వినాయక చవితి
8 ఋషి పంచమి
13 ఉత్తర కార్తి
14 పరివర్తన ఏకాదశి
15 కల్కి జయంతి, వామన జయంతి
17 అనంత పద్మనాభ చతుర్దశి
18 మహాలయపక్ష ప్రారంభం
20 ఉండ్రాళ్ల తద్ది
21 సంకష్టహర చతుర్థి
27 హస్త కార్తి
28 మతత్రయ ఏకాదశి
30 మాస శివరాత్రి

## అక్టోబర్ 2024

2 మహాలయ అమావాస్య
3 దేవీ నవరాత్రుల ప్రారంభం
9 సరస్వతీ దేవి పూజ
10 దుర్గాష్టమి, చిత్త కార్తి
11 మహర్నవమి
12 విజయదశమి, శమీ పూజ
17 తులా సంక్రమణం
19 అట్లతద్దె
24 స్వాతి కార్తి
28 మతత్రయ ఏకాదశి
29 ధన త్రయోదశి
30 నరక చతుర్దశి, మాస శివరాత్రి
31 దీపావళి పండుగ

## నవంబర్ 2024

1 కేదార వ్రతం
3 బగినీ హస్త భోజనం, యమవిదియ
5 నాగులచవితి, 6 విశాఖ కార్తి
13 క్షీరాబ్ది ద్వాదశి, 14 నెహ్రూజయంతి
15 కార్తీక పౌర్ణమి, జ్వాలా తోరణం
19 అనూరాధకార్తి, 29 మాస శివరాత్రి

## డిశంబర్ 2024

2 జేష్ఠ కార్తి
7 సుబ్రమణ్య షష్టి
11 గీతా జయంతి
13 హనుమద్వ్రతం
16 ధనుర్మాస ఆరంభం
28 శని త్రయోదశి
29 మాస శివరాత్రి

## జనవరి 2025

1 ఆంగ్ల సంవత్సరాది
10 వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి
11 శని త్రయోదశి
13 భోగి పండు
14 సంక్రాంతి
15 కనుమ పండుగ
16 ముక్కనుమ
17 సంకష్టహర చతుర్థి
24 శ్రవణ కార్తి
28 మాస శివరాత్రి
29 చొల్లంగి అమావాస్య

## ఫిబ్రవరి 2025

3 శ్రీ పంచమి
4 రథ సప్తమి
5 భీష్మాష్టమి 8 భీష్మ ఏకాదశి
12 మాఘ పూర్ణిమ, కుంభ సంక్రమణం
26 మహా శివరాత్రి
28 టైలర్స్ డే

## ఫిబ్రవరి 2025

4 శ్రీ కంఠ జయంతి
10 కోరుకొండ తీర్థం
11 నృసింహ ద్వాదశి
14 హెూళీ పండుగ
18 మాస శివరాత్రి
29 క్రొత్త అమావాస్య
30 శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం






# వృషభరాశి ఫలం

కృత్తిక: 2,3,4 రోహిణి: 1,2,3,4 మృగశిర: 1,2 పాదములు

ఆదాయం-2, వ్యయం-8, రాజపూజ్యం-7, అవమానం-3

TV4 TELUGU నిజమే మా నైజం

ఈరాశివారికి మే 1నుండి సంవత్సరాంతంవరకు జన్మరాశి యందు గురుడు రజితమూర్తిగానూ, శనైశ్చరుడు సంవత్సరమంతా రాజ్యస్థాన మందు తామ్రమూర్తిగానూ, రాహుకేతువులు సంవత్సరారంభంనుండి సంవత్సరాంతము వరకు ఏకాదశ, పంచమ స్థానములందు సువర్ణ-మూర్తులుగానూ సంచరిస్తారు.రాహువు లాభస్థానమందుయుండుటచే అన్నిరంగాలలో విజయాన్ని కలుగజేస్తాడు. ఆర్థికలాభాలు, ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. దశమ శని ఆత్మస్థైర్యాన్ని ఇస్తాడు. నూతన వ్యాపారాలను చేస్తారు. కృషికి తగిన ఫలితం వస్తుంది.

వృషభరాశిలోనికి గురుసంచారం వీరికి ఆశావాద దృక్పథంతోబాటు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుంది. వ్యవసాయరంగం వారికి అత్యున్నత ఫలితాలు ఉంటాయి. కొత్తరకం పంటలను పండించి అధికాదాయం పొందుతారు. అనుకున్న ఆశయాన్ని సాధించటానికి ప్రయత్నిస్తే పట్టిందల్లా బంగారం అవుతుంది. వ్యక్తిగత ఎదుగుదలతోపాటు కొత్త అవకాశాలు లభిస్తాయి. అయితే సంవత్సర ప్రారంభంలో వ్యయరాశి గతుడైన గురుడు శుభమూలక ధనవ్యయాన్ని కలుగజేస్తే, తదుపరి జన్మరాశియందు గురుని సంచారం వలన స్థాన చలన, స్థానభ్రంశం ఉదర సంబంధ అనారోగ్యసమస్యలు, తలనరముల, కండరముల నొప్పులను అధిగమించుటకు గురువారం శనగలు దానంచేయవలెను వ్యవసాయదారులకు,రైస్‌మిల్లర్లకు గతంకన్నా బాగుంటుంది. చేనేత పనివారలకు, సినీ, గాయక, నాటకరంగ కళాకారులకు సామాన్యము. యాంత్రికరంగాల వారికి అనుకూలం. దశమస్థానమందు శనిసంచారం కొంతమేరకు ఆశించిన ఫలితాలనివ్వదు. దోషప్రదము, వృత్తి నష్టము, పాప కార్యాచరణ, కర్మ భ్రష్టత, పరితాపము, దు:ఖము, మానభంగం, విఘ్నములు, వ్యాకులత, ఆదాయనష్టం, కీర్తిభంగం, ఉద్యోగబాధలు వంటి కష్టనష్టములు కలుగును. ఏకాదశ స్థానమందలి రాహువు, తృతీయ స్థానమందలి కేతువు ఆదాయవనరులపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. దీర్ఘాయుర్దాయంతో శక్తివంతంగా అన్నిరంగాలలోనూ రాణించేటట్లు చేస్తుంది. జీవితంలో సంపద మరియు శ్రేయస్సును ఇనుమడింపజేస్తాయి. అప్పుడప్పుడు మనో విచారం, సోదర హాని, మర్యాద హాని, సోదరుని గురించి చింత కలుగుతాయి. హెూటల్ నిర్వాహకులకు, బిల్డర్లకు వ్యాపారాలు కలిసివస్తాయి. కృత్తిక నక్షత్రం వారికి శుభకార్యాలు కలిసివస్తాయి. రోహిణి నక్షత్రం వారికి నవంబర్ నెలలో ఇబ్బందులు, మృగశిర నక్షత్రం వారికి అక్టోబర్‌లో ఆర్థికంగా ఒడిదుడుకులు కల్గుతాయి. ఈరాశివారికి అదృష్ట సంఖ్య '6'

ఏప్రిల్: సంవత్సరారంభంనుండి మంచి ఫలితాలు కల్గును. ధనలాభం కీర్తి, పుష్కలమగు శరీర ఆరోగ్యం, కాంతియూ, ద్రవ్యలాభము, వృత్తి, వ్యాపారాలలో ధనలాభము కలుగును. స్టాక్ మార్కెట్ కలిసి వచ్చును

మే: ఆర్థికపరమైన స్వావలంబన కలుగును. అనేక మార్గాలనుండి ఆదాయం వస్తుంది.పెట్టుబడులు, వ్యాపారాలు, వృత్తి విషయాలలో ఆర్థికంగా ముందంజ. ఆరోగ్యం సహా అన్నింటా ముందంజ.

జూన్: రక్తపోటు, అనారోగ్యం, కాలాతిక్రమణ, తలచినపనులఆలస్యం కార్యవిలంబనం, ఆదాయానికి మించిన ఖర్చు, అస్వస్థత.

జులై: స్వతంత్రభావంకలిగి వాగ్ధాటి, ముక్కుసూటితనంతో ఇతరులపై విరుచుకుపడతారు. ప్రయాణాలు కలిసి వస్తాయి. కాంతి సంబంధిత చికిత్సలు చేయించుకోవలసివస్తుంది. తండ్రితో సత్సంబంధాలుంటాయి

ఆగస్టు: సమాజంలో పేరుప్రఖ్యాతులు, మంచిఆరోగ్యం,ధనాగమనం ధైర్యంతో కార్యభారాన్ని నిర్వర్తించడం, ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది విద్యార్థులకు ఉన్నతవిద్యలు కలిసివస్తాయి. గృహ, వాహన యోగం.

సెప్టెంబర్: పలుకుబడి,గౌరవం, ధనాదాయం పెరుగుతుంది. విద్యార్థులు కొత్తకోర్సులలో బాగా రాణిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు

అక్టోబర్: పనివత్తిడివలన కుటుంబంతో సరైనసమయం గడపకపోవడం వల్ల అవగాహనాలోపం, విందువినోదాలకు, జూదంవంటి విషయాలకు దూరంగాఉండటం మంచిది. సంఘంలోగౌరవం,ఉద్యోగులకు అనుకూలం సర్వకార్యములయందు అనుకూలత, గృహవాతావరణం అనుకూలం

నవంబర్: పైఅధికారుల నియంత్రణ, ఉద్యోగస్తులకు పనిఒత్తిడి వల్ల తోటిఉద్యోగులతో అభిప్రాయబేధాలు, క్రమశిక్షణారాహిత్యంగా ఉండటం ఇతరులను లెక్కచేయకపోవడంలాంటి ఇబ్బందులు ఉంటాయి

డిసెంబర్: అన్నదమ్ముల సహకారం ఉంటుంది. సుఖసంతోషాలకు లోటుండదు. ఆస్తుల విలువ పెరగడం, రత్నాలు, మణులు వంటి వాటిని అమ్మడం వలన ఆదాయం కలుగుతుంది.

జనవరి: ఆర్థికపరంగా ఇబ్బందులు ఉండవు. విదేశీ వీసాలు, విదేశీ ప్రయాణాలు కలిసివస్తాయి. ధైర్యంతో కార్యసిద్ధి కలుగుతుంది. విద్యా వికాసం కలుగుతుంది. ధనం నిల్వచేస్తారు.

ఫిబ్రవరి: ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. రాజకీయాలలో, పోటీ పరీక్షలలో రాణించి ప్రభుత్వంలో, రెవెన్యూ, పోలీస్‌శాఖలలో చేరతారు

మార్చి: అప్పుల నుండి విముక్తి, ఆర్థికంగా స్థిరత్వం మీరు అనుకున్నది అనుకున్నట్లు సాధిస్తారు. ఇమేజ్ పెరుగుతుంది. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. ఇల్లు కొనుగోలు చేయడానికి మార్గం సుగమం అవుతుంది













## కుజ దోషము – అపవాదములు

"సంసారులుకానిదే సర్వేశ్వరులకైనా పరిపూర్ణతలేదు"అనేది ఆర్షవాక్యం. అటువంటి సంసారానికి మూలమైన వివాహవ్యవస్థలో వధూవర జాతక పరిశీలనలలో ఎంతటి విజ్ఞులనైనాసరే ఇబ్బంది పెట్టేది, భయపెట్టే విషయం"కుజదోషం". ఏ మనిషికైనాసరే జన్మలగ్నాత్ 2,4,7,8,12 స్థానాలలో కుజుడున్నా లేక ఆ స్థానాలకు కుజదృష్టి కలిగినా అది స్త్రీల యొక్క భర్తృభావానికి పురుషుల కళత్రభావానికి పీడకలిగిస్తుందని అలాంటిజాతకులకు వివాహం చేయరాదనీ కుజదోషంలేని వధూవరులకు మాత్రమే పెండ్లిచేయాలని పెద్దల ఆదేశం. కానీ వధూవరుల జాతకాలు రెండింటా కూడా కుజదోషం సమతుల్యంగాఉంటే వివాహం చేయవచ్చునని అన్నిశాస్త్రాలూ అంగీకరిస్తున్నాయి అంతేకాకుండా మేష, కర్కాటక, సింహ, వృశ్చిక, ధనుర్మీన లగ్న జాతకులకు కుజదోషం వర్తించదు అని కూడా చెబుతున్నాయి మరియూ మేష, వృశ్చికములకు చతుర్థ కుజుడూ,వృషభ,తులలకు వ్యయ కుజుడూ,మిథున,కన్యలకు ద్వితీయ కుజుడూ, మకర,కర్కాటకములకు సప్తమ కుజుడూ, ధనుర్మీనములకు అష్టమ కుజుడూ, కుంభ, సింహములకు కుజుడెక్కడ వున్ననూ కూడా దోషములేదని పూర్వులు అంగీకరించి ఉన్నారు. కానీ కుజుడు సప్తమస్థానంలో ఉండటం మహాదోషమని విశ్వసించేవాళ్లు తాము భయపడుతూ ఇతరులను భయపెట్టేవాళ్లు కూడా ఉన్నారు. అందుకు కారణం మేష,సింహ,వృశ్చిక, కుంభాలలోని సప్తమ కుజుడు దోషకారేనని, బృహ జ్ఞాతకకారులు చెప్పడమే. కానీ మేషాది పన్నెండు రాశులకూ ఒకే విధమైన ఫలితాలు ఉండవని గుర్తించాలి. ముఖ్యంగా సప్తమ కుజుడి వలన చెప్పుకోబడే శుభాశుభాలన్నీకూడా ఆసప్తమస్థానమైన రాశిని బట్టే ఉంటాయి. ఉదాహరణకి కర్కాటక, ధనుసు, మీనాలు సప్తమాలై ఆ రుశులలో కుజుడుంటే శుభకరుడే గానీ, దోషి కాడు. తులా, వృషభాలు సప్తమమై అక్కడ కుజుడుంటే భార్యాభర్తలిద్దరూ జీవితాంతం అనురాగంగా ఉంటారు. కన్యాకుంభాలు సప్తమమై అక్కడ కుజుడుంటే వివాహానంతరం భోగభాగ్యాలు కలుగుతాయి.

ఏది ఏమైనప్పటికీ మొత్తం మీద గ్రహగత చతుర్విధ సంబంధాలన్నీ చక్కగా పరిశీలించిన తర్వాతనే ఫలనిర్ణయం చేయాలిగానీ జాతకపీఠికలో కుజుడు కనపడగానే కుజదోషం-కుజదోషం అని కంగారుపడడం అమాయకత్వమే తప్ప అన్యం కాదనిమనవి చేస్తున్నాం.

ఇంకా శుక్రుడు, రాహుకేతువుల సంబంధాలు, సప్తమ స్థానాధిపతి యొక్క స్థానబలం, సప్తమ స్థానమందున్న గ్రహముల ప్రభావం, సర్పదోషం మొదలైన యోగాలవలన దాంపత్య జీవిత సుఖాన్ని శాస్త్ర దృష్టితో నిర్ణయించగలగాలి. కావున శాస్త్ర విజ్ఞానం కలవారి చేత జాతకములు పరిశీలన చేసుకుని సుఖ-సంతోషాలను పొందవచ్చును.



# మిధునరాశి ఫలం

మృగశిర: 3,4 ఆరుద్ర: 1,2,3,4 పునర్వసు: 1,2,3 పాదములు

ఆదాయం-5, వ్యయం-5, రాజపూజ్యం-3, అవమానం-6

ఈరాశివారికి మే 1నుండి సంవత్సరాంతంవరకు వ్యవస్థానమందు గురుడు లోహమూర్తిగానూ, శనైశ్చరుడు సంవత్సరమంతా భాగ్యస్థాన మందు సువర్ణమూర్తిగానూ, రాహుకేతువులు సంవత్సరారంభం నుండి సంవ్సరాంతం వరకు దశమ, చతుర్ధ స్థానములందు తామ్రమూర్తులు గానూ సంచరింతురు. శుభకార్యములకు ధన వ్యయం చేయుదురు. ఇతరుల వలన తిట్లు తినాల్సి వస్తుంది. జ్ఞారపముపార్జన చేయుదురు శాంతిని పొందాలని కోరుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు విదేశీభూములను సంపాదించడం, విదేశాలలో స్థిరపడాలని తహతహ లాడుతారు. గృహమున శుభకార్య పరంపర మొదలవుతుంది. ఏడాది అంతా ఆదాయానికిమించిన ఖర్చులుచేయవలసివస్తుంది.ఉద్యోగులు ట్రాన్స్‌ఫర్‌లుఆశించకుండా ఉన్నచోటే కొనసాగుటమంచిది.వ్యాపారులకు వ్యాపారంలో చికాకులు, అధికారుల వత్తిడులు. ఈ సమయంలో ఖర్చు అధికం అవుతుంది. మిధునరాశివారికి గురుడు అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో వక్రించి వ్యయరాశిలో సంచార సమయంలో శాస్త్ర సాంకేతిక పరిశోధకులు జ్ఞానాన్ని విస్తరించుకోని, విస్తృతమైన విషయాలు అన్వేషించి, పరిశోధనలలో రాణించి నూతన ఆవిష్కరణలు చేస్తారు. వ్యాపారస్తులు నూతన మార్గాల ద్వారా వ్యాపార విస్తరణ చేయుదురు కిరాణా, ఫ్యాన్సీ వర్తకులకు అధిక లాభాలు, విద్యార్ధులకు ఉన్నత చదువుల అవకాశం. రాజకీయనాయకులకు నిరాశ, ఫైనాన్స్ రంగంలో ఉన్నవారికి మిశ్రమఫలితాలు. శని భాగ్యస్థానమందు జీవనగమనంలో ఆకస్మికసంఘటనలు, అదృష్టంపై ప్రభావం చూపుతుంది. పితృవర్గం నుండి చెడు అనుభవములు ఎదురవుతాయి. శ్రీవేంకటేశ్వర స్వామి ఆరాధన, మందపల్లి శనైశ్చరునిక్షేత్రములో తైలాభిషేకములు చేయుట వలన కొంతవరకు ఇబ్బందుల నుండి బయటపడే అవకాశం ఉంది భూముల కొనుగోలు, క్రమేపీ అన్నివిషయాలలో ముందంజ. ఆర్థిక పరిపుష్టి కలుగుతుంది. ఈరాశివారు కష్టించిపనిచేసి పేరుప్రఖ్యాతులు గడిస్తారు. ధనాన్ని ఆర్జిస్తారు. ఆరుద్ర వారికి స్నేహితులతో బంధువులతో ప్రతికూల పరిస్థితులు, చదువు, ఉన్నత విద్యలలో ఆసక్తి చూపించి అనుకూల పరిస్థితులు ఏర్పరచుకుంటారు. పునర్వసు నక్షత్రం వారు ఉత్తమమైన గుణములు కలిగియుంటారు. ఇతరులచేత ప్రశంశలు పొందుతారు. ఈరాశివారు నిరాశను అధిగమించినచో సకలకార్యాలలో జయము పొందెదరు. శనైశ్చరునికి భాగ్యస్థానమందు సువర్ణమూర్తి వంతముచే ప్రతికూల ఫలితములు తగ్గి అన్నివిధాల యోగించును. ఈరాశివారి అదృష్ట సంఖ్య '5'

ఏప్రిల్: వృత్తి, వ్యాపారములలో ధనాదాయం బాగుంటుంది. శుభ కార్యములు జరుగును. పాతబకాయిలు వసూలు అవుతాయి. నూతనప్రయత్నములు కలిసివచ్చును, కృషికితగ్గ ఫలితంపొందుతారు

మే: బంధువర్గం వారితో ఆకస్మిక కలహములు, ఆదాయమునకు మించిన ఖర్చులు అగుచుండును. నూతన స్త్రీ పరిచయం, బంధు మిత్రులు కలియుట, సుఖసంతోషములతో ఉందురు.

జూన్: శరీర ఆరోగ్యం సాధారణంగా ఉండును, బంధుమిత్రులతో అనవసర సంభాషణలు, కలహములు, చెడుస్నేహములు, ధననష్టం

జులై: ధనం విషయంలో చికాకులు, చేయుపనియందు అభివృద్ధి ఉండదు. అధికారులన భయం, సాంఘికంగా గౌరవమర్యాదలకు లోటు ఉండదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది

ఆగస్టు: స్వభావ సంబందిత సమస్యలు ఎదురవుతాయి. నాలుకను అదుపులో ఉంచుకోవాలి. కుటుంబంలో ప్రమోషన్. మంచి ఆరోగ్యం మరియు సంపదలో పెరుగుదల కాలం.

సెప్టెంబర్: మానసిక వత్తిళ్లు, ఆందోళనలు అధిగమిస్తారు. బంధువులు మరియు మిత్రులు మీ విలువ గుర్తించి తగిన గౌరవం ఇస్తారు.

అక్టోబర్: ఉద్యోగ జీవితంలో సమస్యలు, వాపారులకు అధికారుల వత్తిడి. మాసారంభంలో వచ్చే అనారోగ్య సమస్యలు ద్వితీయార్ధంలో పరిష్కారం. ఈ సమయంలో ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొడతారు

నవంబర్: కృతజ్ఞతాపూర్వకంగా ఉండటంవల్ల మీశోభ పెరుగుతుంది ప్రయాణాలు కూడా లాభదాయకంగా ఉంటాయి. ప్రియమైనవారితో ఎక్కువ సమయం గడపటానికి అవకాశం ఉంటుంది.

డిసెంబర్: ఇది ఆనందదాయకమైన, అదృష్టవంతమైన కాలం, మీ ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. వ్యాజ్యాల విషయాల్లో కూడా ఉపశమనం కనిపిస్తుంది. మీస్థితి మరియు సంపాదన మెరుగవుతుంది

జనవరి: మీఆశయాలు, లక్ష్యాలను మననంచేసుకుని, అవరోధాలను అధిగమించి, సహనం మరియు శాంత స్వభావంతో అన్నింటిలోనూ విజయం సాధిస్తారు. వాహనచోదకులు ప్రయాణాలలో జాగ్రత్తపడాలి

ఫిబ్రవరి: చట్టపరమైన సమస్యలు వస్తాయి. ఆరోగ్యపరంగా జాగ్రత్త అవసరం. తలనరాల నొప్పి, అజీర్ణం, రక్తప్రసరణ సమస్యలు మరియు పైల్స్ కంప్లైంట్ వంటి సమస్యలు. కొన్ని అనవసర ఖర్చులు, నష్టాలు

మార్చి: ధనాన్ని అధికంగా ఖర్చు చేసినట్లు ఆరోపణలు, ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఛాతీ, గొంతు, వెన్నెముక, మోకాలు మరియు తుంటికి సంబంధించిన కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం









గ్రామ ప్రజలు, అధికారులు
ప్రజాప్రతినిధులకు

ఉగాది శుభాకాంక్షలు

రమావత్ విజయ
సర్పంచ్

బి.మల్లిఖార్జునరావు
కార్యదర్శి

పాలకవర్గం & సిబ్బంది

కొల్లూరు గ్రామపంచాయితీ
కొల్లూరు (మం), గుంటూరు జిల్లా



శ్రీమతి
వరి శ్రీదేవి
సర్పంచ్

ఉగాది శుభాకాంక్షలు



ఘంటా రామమోహనరావు
కార్యదర్శి

పాలకవర్గం & సిబ్బంది

రామవరప్పాడు పంచాయితీ
విజయవాడ రూరల్, ఎన్.టి.ఆర్.జిల్లా

గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



నీలా ఉషారాణి-రమేష్
సర్పంచ్, పెదపులివర్రు గ్రామ పంచాయితీ
పాలకవర్గం, కార్యదర్శి మరియు సిబ్బంది



గ్రామ ప్రజలు, అధికారులు
ప్రజాప్రతినిధులకు

ఉగాది శుభాకాంక్షలు

భూక్యా కవిత
సర్పంచ్

జి.మునేశ్వరరావు, కార్యదర్శి

గుంటుపల్లి గ్రామ పంచాయితీ
ఇబ్రహీంపట్నం మండలం, NTR జిల్లా

గుళ్ళపల్లి అభివృద్ధికి సహకరిస్తున్న
పెద్దలు, ప్రజాప్రతినిధులు,
ప్రజలు, అధికారులకు మా
కృతజ్ఞతాభివందనములు

ఉగాది శుభాకాంక్షలు

చెన్ను శివమ్మ కోటేశ్వరరావు
సర్పంచ్, గుళ్ళపల్లి

కార్యదర్శి, పాలకవర్గం & సిబ్బంది

ప్రగతిపథంలో
ప్రసాదంపాడు
గ్రామ పంచాయతీ

సర్నాల గంగారత్నం
సర్పంచ్

గూడవల్లి నరసింహారావు
ఉప సర్పంచ్

జె.రాజేంద్రప్రసాద్, కార్యదర్శి

| | | |
|---|---|---|
| నెల్లిమర్ల పార్వతి | కురుమిని శ్రీను | మజ్జి సత్యవతి |
| సర్నాల బాలాజి | కొంగర ఉమామహేశ్వరి | గోగిశెట్టి లక్ష్మి |
| బొప్పన హరికృష్ణ | దేవినేని శ్రీనివాసరావు | లంకా శ్రీనివాసరావు |
| పిన్నిబోయిన రవికుమార్ | కె.వెంకటేశ్వరమ్మ | పి.కరుణాకర్‌రాయ్ |
| దాసరి తులసి | శెట్టికం సుధారాణి | గూడపాటి శివదుర్గ |

# పుష్కర, కర్తరి నిర్ణయము

ది.01-5-2024 శ్రీ క్రోధినామ సంవత్సర చైత్ర బహుళ అష్టమి బుధవారం మధ్యాహ్నం గం. 1 లగాయితు నర్మదా(రేవా) నదికి పుష్కరములు ప్రారంభమగును. ది.01-5-2024 లగాయితు ది.12-5-2024 వైశాఖ శుద్ధ పంచమి ఆదివారం వరకు 12 రోజులు ఉండును. నర్మదా నది ప్రవహించు ప్రాంతములందు ఓంకారేశ్వరం స్నానాది తర్పణములు, పిండప్రదానములు, దానధర్మములు చేసిన యెడల పితృదేవతలు తరించెదరు.

కర్తరి నిర్ణయం (డొల్లు చిన్న కర్తరి) :- ది.4-5-2024 శనివారం లగాయితు డొల్లు కర్తరి. శ్రీక్రోధినామ సంవత్సర చైత్ర బహుళ ఏకాదశి వారం లగాయతు

నిజ పెద కర్తరి :- ది.11-5-2024 శనివారం లగాయితు 28-5-2024 వరకు నిజ కర్తరి. శ్రీక్రోధినామ సంవత్సర వైశాఖ శుద్ధ చవితి శనివారం లగాయతు వైశాఖ బహుళ పంచమి మంగళవారం 28-5-2024 వరకు పెద కర్తరి ఉండును.


బంగారం (వినీత్)
బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్స్
పేరేచర్ల డొంక, పేరేచర్ల, గుంటూరు. 99663 95866
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో
40mm 3/4, 1/2, బేబీ, డస్టు మరియు ఇసుక, గ్రావెల్ అన్నివేళలా సప్లయి చేయబడును.




బాడుగకు ట్రాక్టర్లు పంపబడును
డేగల లక్ష్మీనారాయణ
(లక్ష్మణ్)

Andhra Labs
ఆంధ్ర ల్యాబ్స్
24 hr SERVICE EVERY DAY
క్లినికల్ రిఫరల్ లేబొరేటరీ

డోర్ నెం: 52-3-194, గుంటూరు వారి తోట 2వలైను, గౌడీమఠం దగ్గర , గుంటూరు.
వరికూటి శ్రీనివాసరావు
సెల్: 994 976 8929
Email:andhralabs@gmail.com
అన్ని రకముల రక్తపరీక్షలు చేయబడును
944 131 7878, 944 132 7878

## విద్యా శుభ విషయములు

అక్షరాభ్యాసము: బిడ్డ 5సంవత్సరాల 5నెలల 5రోజుల వయసులో ఉండగా ఉత్తరాయణంలో గురు,శుక్రమౌఢ్యములు లేనప్పుడు అనాధ్యాయరహితంగా చూసి అష్టమశుద్ధిగల మేష, కటక, తుల, మకర లగ్నాలలో ఉదయకాలమందే జరిపించాలి. ప్రస్తుతకాలమాన పరిస్థితులను బట్టి 3వ ఏడాదిలో జరుగుచున్నవి. విజయదశమి, అక్ష తదియ రోజుల యందు జరిపించవచ్చని కొందరి అభిప్రాయం.2,3,5,7,10,13 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారములు అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, రేవతి నక్షత్రములు మంచివి.

వేద విద్యారంభమునకు 1,4,8,9,,14,15 తిథులు పనికి రావు. 7,13 మధ్యమము. మిగిలిన తిథులలో గురుపాదులు నిర్ణయించిన తిథినాడు అశ్విని, రోహిణి ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణ, రేవతి నక్షత్రములు ఉన్నప్పుడు ద్విసభావ రాశులు లగ్నమయితే శుభం


KNOWLEDGE IS POWER KNOWLEDGE IS POWER KNOWLEDGE IS POWER KNOWLEDGE IS POWER

A CENTRE OF ACADEMIC EXCELLENCE 25 YEARS

**V.R EDUCATIONAL INSTITUTIONS**

OLD GUNTUR. ☎ 0863-2227196 @ 9490105926 www.vredugroup.com

"ARISE! AWAKE! AND STOP NOT UNTIL THE GOAL IS REACHED"

— Vivekananda



KNOWLEDGE IS POWER KNOWLEDGE IS POWER KNOWLEDGE IS POWER KNOWLEDGE IS POWER



**ఆదిత్య మల్టీస్పెషాలిటీ హాస్పటల్**



24 గంటలు వైద్యసేవలు అందుబాటులో



డా॥ పాకనాటి కృష్ణ స్రవంత్

ఎముకలు, కీళ్ళవైద్య నిపుణులు MS Mch Ortho

జాయింట్ రీప్లేస్‌మెంట్ & వెన్నెముక స్పెషలిస్ట్



డా॥ చదలవాడ అమూల్య

MD General

షుగరు, బిపి, గుండె, ఊపిరితిత్తులు, విషజ్వరాలు మొదలగు అన్నివ్యాధులకు వైద్యనిపుణురాలు

గుంటూరు వారి తోట 3వ లైను, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురు రోడ్డు, పీపుల్స్ ట్రామా హాస్పిటల్ వెనుక, గుంటూరు. ఫోన్: 0863-2220395

adityamultispecialityhospital.com, adityamultispecialityhospital.in

# కర్కాటకరాశి ఫలం

పుష్యమి: 1,2,3,4 ఆశ్లేష: 1,2,3,4 పునర్వసు: 4వ పాదములు

ఆదాయం-14, వ్యయం-2, రాజపూజ్యం-6, అవమానం-6

ఈరాశి వారికి ధనవిషయంలో అన్నివిధాలా బాగుండును. ఏపని తలపెట్టినా లాభదాయకముగాయుండును. పెండింగ్ వ్యవహారాలు పరిష్కారమునకు వచ్చును. స్థిరాస్తిని అభివృద్ధి చేయుదురు. వ్యాపార అభివృద్ధి, ధనలాభం, కుటుంబ సౌఖ్యం కలుగును. ఉద్యోగస్థులకు ప్రమోషన్లు వచ్చును. కోర్టు వ్యవహారములలో విజయం పొందెదరు ప్లీడర్లకు, డాక్టర్లకు ధనసంపాదన బాగుంటుంది. స్వగృహ యోగం, వాహనయోగం ప్రాప్తిస్తుంది. ఆరోగ్యకారణాల వలన అనుకున్నపనులు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. విద్యార్థులకు అనుకూలంగా ఉంది వ్యవసాయదారులకు పంటలు బాగా పండి లాభం కలుగుతుంది. క్రిమికీటకాలవలన రాబడిలో కొంత నష్టం జరుగును. పెట్టుబడులు ఎక్కువ అవుతాయి. ఉద్యోగస్తులకు ఉద్యోగాభివృద్ధి, ప్రమోషన్లు వచ్చుట, ధనాదాయం బాగుండుట, స్థలమార్పులు జరుగును. నిరుద్యోగులకు ఉద్యోగములు ఆలస్యంగా వచ్చును. వ్యాపారులకు లాభసాటిగా ఉండును. అధికారులయొక్క వత్తిడి హెచ్చుగా ఉండును ధనవ్యయంతో పరిస్థితులు చక్కబడును. క్రీడాకారులు, కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉండును. కాంట్రాక్టర్లకు మధ్యమధ్యలో లేబర్ సమస్యలు వచ్చి పనులకు ఆటంకం కలిగి ఖర్చులు పెరిగినా కూడా పెద్దపెద్ద కాంట్రాక్టులు వచ్చి మిక్కిలిగా ధనాదాయం కలుగును.

రాజకీయనాయకులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చెదరు. ఎచ్చటకు వెళ్లినా గౌరవమర్యాదలు పొందెదరు. ప్రజాదరణ పెరుగును. ధనం విషయంలో కొంత సొమ్ము అనుకున్న దానికన్నా ఎక్కువ ఖర్చవుతుంది ఈరాశి స్త్రీలకు అన్నివిధములా యోగదాయకముగా యుండును. ధన గౌరవాదులకు లోటు యుండదు. వివాహము కావలసినవారికి మంచి సంబంధములు కుదురును. ఉద్యోగాలలో ఉన్నవారికి ప్రమోషన్లు, అనుకున్న చోట్లకు ట్రాన్స్ఫర్లు అవుతాయి. భార్యాభర్తల అన్యోన్నత ఇనుమడిస్తుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండవలెను. ఔషధసేవలు చేయుట జరుగును. వైద్యమునకు ఖర్చులు అగును. పునర్వసు 4వ పాదంవారికి మే, జూన్, సెప్టెంబర్, అక్టోబరు, డిశంబర్ జనవరి నెలలు అన్నివిధాలా బాగుండును. పుష్యమి నక్షత్రం వారికి మే,జూన్, సెప్టెంబర్, అక్టోబర్, ఫిబ్రవరి నెలలు అన్నివిధాలా బాగు. ఆశ్లేష నక్షత్రం వారికి జూన్, జులై, అక్టోబర్, నవంబర్, ఫిబ్రవరి,మార్చి అన్నిరకాలుగా బాగుంటుంది. హఠాత్పరిణామాలు అధిగమించుటకు హనుమాన్ చాలీసా, శ్రీవేంకటేశ్వర సుప్రభాతం నిత్యం పఠించుటవల్ల ఆశయసిద్ధి కలుగుతుంది. ఈరాశివారికి అదృష్ట సంఖ్య '2'

ఏప్రిల్: అష్టమ కుజ ప్రభావం వలన ఆరోగ్యస్థితి కాపాడుకొనుటకు నిత్యం సూర్య, సుబ్రహ్మణ్య ఆరాధన, అశినీ దేవతలకు, వైద్యనాథ, ధన్వంతరీ మొదలగు విష్ణుదేవతాకమైన దేవతలన పూజించాలి.

మే: గత ఏడాది చేసిన అప్పులను చాలావరకు తీర్చగలుగుతారు. అష్టమస్థానంలో శనిసంచారంవల్ల ప్రతిబంధకములు, ఇష్టంలేని పనులు చేయవలసివచ్చిననూ అన్నింటినీ అధిగమిస్తారు.

జూన్: మీఅపారమైన తెలివితేటలతో సభలలో ప్రత్యర్థులను ఆకట్టుకొని విశేష ప్రజాదరణ, అభిమానాన్ని చూరగొంటారు. ఇతరులకు మీపై సానుకూల ధోరణి ఉంటుంది. విజయకాంక్షతో ఉంటారు.

జులై: సీనియర్లతో సమస్యలను ఎదుర్కొనుటకు సహనంగా ఉండాలి

ఆగస్టు: శత్రువులవిషయంలో అప్రమత్తంగా ఉండండి. చెడుసావాసాలు వదిలేస్తే శుభ ఫలితాలు, మంచి ఆరోగ్యాన్ని మరియు మరిన్ని ఆదాయ వనరులను కనుగొనగలుగుతారు. వ్యాపారస్తులకు బాగుంది

సెప్టెంబర్: మీ ఆదాయానికి మంచి ప్రోత్సాహం కలుగుతుంది. పిల్లల విషయంలో వృద్ధి, సంతోషకరమైన శుభవార్తను వింటారు. సమాజంలో మీ హోదా మరియు గౌరవమర్యాదలు గణనీయంగా పెరుగుతాయి

అక్టోబర్: ప్రతికూలపరిస్థితులను అర్థం చేసుకోలేకపోవడం, స్వయం నిర్ణయాధికారం కోల్పోవడం, అహంకారానికి గురవడం, అబద్ధాలు ఆడవలసి రావడం జరుగుతుంది. సంపద, ఆస్థులు పెరుగుతాయి

నవంబర్: పిల్లల విషయాలు సంతృప్తికరంగా ఉంటాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. గాయాలు, వాహన అవరోధాలు కలిగే అవకాశం. భాగస్వామ్య వ్యాపారాలు పనికిరావు.

డిసెంబర్: సహోద్యోగులతో వివాదాలను ఉత్తమంగా తప్పించుకోవాలి విద్యార్థుల ప్రయత్నాలు కార్యరూపందాలుస్తాయి. చదువు విషయంలో మరింత కృషి, శ్రద్ధ అవసరం. పెట్టుబడులకు అనుకూలం కాదు

జనవరి: ఆర్థిక విషయాలలో శ్రద్ధ అవసరం, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి. మానసిక ఒత్తిడి, వాదనలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా గుండె, పొట్టకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు వస్తాయి

ఫిబ్రవరి: వ్యయరాశిలో కుజవక్రం ముగియడం శుభఫలితాలను మంచి ఆరోగ్యాన్ని మరయిఉ మరిన్ని ఆదాయ వనరులను కల్పిస్తుంది. మీ స్నేహితుల నుండి మద్ధతు పొందుతారు. రియల్టర్లకు అనుకూలం.

మార్చి: ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. సమాజంలో మీ హోదా, గౌరవం పెరుగుతాయి. ప్రభుత్వపరంగా మద్ధతు, గుర్తింపు వస్తాయి. కుటుంబవిషయాలు సంతృప్తిగా ఉంటాయి







సాధారణ ఫీజులతో
IIT, MEDICAL & CIVILS.

Admissions Open
Pre-KG to X Class

Re-opens on
12-06-2019

Available

అంతర్జాతీయ మేధావులను క్రీడాకారులను అందించిన విద్యాసంస్థ



"సమయోచితకవసరమగు చాతుర్యమే"

ప్రజ్ఞ

PRAGNA CONVENT & SMART SCHOOL GUNTUR

SSC 2019 1 MARKS GRADES

10/10 2 GPA

కాన్వెంట్ & స్మార్ట్ స్కూల్

నగరంపాలెం, గుంటూరు. ఫోన్-2222385
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ

TV4 TELUGU
నిజమే మా నైజం

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో...

రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలకు
మరియు అన్ని నియోజకవర్గ కేంద్రాలకు
స్టాఫ్ రిపోర్టరు, మార్కెటింగ్ సిబ్బంది కావలెను.
ఆసక్తి కలిగిన వారు మీ బయోడేటా వివరాలను
ఈ-మెయిల్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా పంపడి

ఉగాది శుభాకాంక్షలు

9177 972 666 tv4indiatelugu@gmail.com

YouTube TV4TELUGUINDIA TV4TELUGU www.tv4india.com

GDCC BANK

# గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్

పరిపాలనా కార్యాలయం, గుంటూరు. www.gunturdccb.com

- అన్ని బ్యాంక్‌ల కంటే డిపాజిట్లపై అత్యధికంగా 7.5% వడ్డీ, సీనియర్ సిటిజన్లకు 8.5% ఇచ్చే ఏకైక బ్యాంక్
- స్వయం సహాయక సంఘములకు అతి తక్కువ వడ్డీ 9% కే ఋణాలు
- రాష్ట్ర ప్రభుత్వం వారి వైయస్ఆర్ ఆసరా మరియు '0'% వడ్డీ మొత్తాలు గ్రూపులు లబ్ధి పొందవచ్చును
- ఎడ్యుకేషన్ లోన్ క్రింద 40 లక్షల రూపాయల వరకు ఋణ సదుపాయం కల్పించబడును.
- వాహనాల కొనుగోలు నిమిత్తం 10 లక్షల వరకు ఋణ సదుపాయం అందించబడుతుంది
- రైతులకు బ్యాంకు నందు పంట ఋణములు, దీర్ఘకాలిక ఋణముల సౌకర్యం కలదు
- అతి తక్కువ వడ్డీకే గోల్డ్ లోన్ సదుపాయం కలదు.

శ్రీమతి టి.కృష్ణవేణి, సి.ఇ.వో



రాతంశెట్టి సీతారామంజనేయులు
(లాలుపురం రాము)
ఛైర్మన్



నల్లపాటి రామయ్య



కోట హరిబాబు



వెలిశెల ఏడుకొండలు (అనిల్)



పీటా వెంకటేశ్వరరావు



వట్టికొండ కోటేశ్వరమ్మ



దుమావతు గోవిందనాయక్

రైతులకు, ఖాతాదారులకు, అత్యధిక వడ్డీ, అన్ని రకాల సేవలు ఇచ్చే ఏకైక బ్యాంక్

# సింహ రాశి ఫలం

మఖ: 1,2,3,4 పుబ్బ: 1,2,3,4 ఉత్తర: 1వ పాదములు

ఆదాయం-2, వ్యయం-14, రాజపూజ్యం-2, అవమానం-2



ఈరాశి వారికి ప్రారంభం నుండి అన్నివిధములుగా బాగుండును. ధన గౌరవాదులకు లోటుండదు. నూతన వ్యక్తులతో స్నేహలాభం కలుగును. బంధువర్గం వారి సహాయసహకారాలతో శుభకార్యాలు జరుగును. నూతన వ్యాపార ప్రయత్నములు ఫలించును. వృత్తి, వ్యాపార రంగముల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ధనాదాయం బాగుండును. ఉన్న స్థానం విడిచిపెట్టి వేరొక చోటుకి వెళ్ళుట, గృహనిర్మాణాది కార్యక్రమములు నెరవేరుట, స్థిరాస్థి అభివృద్ధిచేయుట జరుగును. వత్రుబాధలు తొలగుల, భార్యాభర్తల మధ్య అన్యోన్యత, అనారోగ్యసమస్యలు, మనస్థిమితం లేకపోవుట జరుగును.

విద్యార్థులకు శ్రమకు తగినఫలితం, ఎంట్రన్స్ పరీక్షలలో ర్యాంకులు వచ్చును. ఉద్యోగులకు ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రైతులకు పంటలు బాగాపండి లాభించును. పండ్లతోటలు, చెఱువులు సాగు చేయు రైతులకు లాభసాటిగా ఉండును. ఋణభారం తగ్గుతుంది. వ్యాపారులకు అన్నివిధాలుగా అనుకూలం. నూతన ఏజన్సీలు, ఎక్స్‌పోర్ట్ వ్యాపారముల వల్ల లాభం కలుగుతుంది. వైవాహికజీవితం బాగుండి కుటుంబవృద్ధిని, సమాజంలో గౌరవం, ఆదరణ కలిగి యుంటారు. రాజకీయ నాయకులు ఎన్నికలలో విజయం సాధిస్తారు. అన్ని రకాల వ్యాపారులకు, రైస్‌మిల్లర్లకు గతం కంటే అనుకూలమైన సమయం. క్రమేపీ నిరాశను వీడి ఉత్సాహంవైపు నడుస్తారు.

సింహరాశికి కళత్రస్థానమైన కుంభరాశిలో శని సంచారం కూడా మిశ్రమ ఫలితాలనిస్తుంది. వైవాహిక జీవనం, భార్య ద్వారా సంక్రమించే ఆస్తులు, వ్యాధులు, ఇతరులచే తప్పులు వేలెత్తి చూపబడటం మరియు శత్రువులు సంబంధాలు మరియు భాగస్వామ్య వాపారాలు మొదలగునవి ప్రభావితం అవుతాయి. మీ భవిష్యత్తు, సంపాదన, చేసే వ్యాపారాలు మొదలగు విషయాలలో మీ ప్రయత్నాలు ఆలస్యంగా ఫలితాలనిస్తాయి అన్ని విషయాలలోనూ సంయమనం నైతికవిలువలు పాటించడంవల్ల చట్టపరమైన మరియు నైతిక మార్గదర్శకాలకు అనుగుణంగా పన్జేస్తే ఈ చికాకులను అధిగమించవచ్చు. రాహువు అష్టమస్థానమందునూ, కేతువు దనస్థానమందునూ వ్యవహార ప్రతిబంధకములను కలుగజేస్తాడు. లైంగికవ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది, మానసిక క్షోభ ఉంటుంది. నీచమైన కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్త వహించాలి. విష్ణుసహస్రనామం వినడం, దుర్గాదేవి ఆరాధనచేయటం దక్షిణామూర్తి ధ్యానశ్లోకములు చేయుటవలన కొంతవరకు మంచి ఫలితాలు ఉండవచ్చును. ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '1'

ఏప్రిల్: దూరప్రాంతాలకు వెళ్లవలసివస్తుంది. వృత్తి, వ్యాపారాలు అనుకూలం కాదు. చట్టపరమైన సమస్యలకు, కోర్టు వివాదాలకు పరిష్కారదిశలో వెళ్లే మంచిది. ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలి.

మే: అజీర్ణం, రక్తప్రసరణ సమస్యలు, పైల్స్ మిమ్మల్ని ఇబ్బంది పెట్టొచ్చు. నిరుత్సాహం/అసౌకర్యభావనను తొలగించుకొనుటకు యోగాభ్యాసం వంటివి చేయటం మంచిది.

జూన్: వ్యాధుల నుండి ఉపశమనం, ఆదాయాన్ని మరియు వృద్ధిని పొందుతారు. అందరితో సత్సంబంధాలుంటాయి. అనేక మార్గాల్లో ఆదాయం లభిస్తుంది. వ్యాపారులు లాభాన బాట పయనిస్తారు.

జులై: అన్నిరకాల వృత్తుల వారికి అధికాదాయం కార్యసిద్ధిస్తుంది. భూమి, గృహ వంటి స్థిరచరాస్థులను కూడబెట్టే అవకాశం ఉంది.

ఆగస్టు: సంపద, ఆనందం, విద్యలో విజయం, వివాహ అవకాశాలు, వినోదం మరియు వ్యాపారంలో వృద్ధిని పెంచుతుంది. చెడుసావాల వలన తిరోగమనావకాశాలుంటాయి. ప్రయాణాలు వాయిదా మంచిది

సెప్టెంబర్: ఆరోగ్యాన్ని మరియు ఆదాయాన్ని ఇస్తుంది ఈ నెల. శుభ వార్తలు వింటారు. రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు మంచి సమయం. వివాహ అవకాశాలు, వినోదం మరియు వ్యాపారంలో వృద్ధిఉంటుంది

అక్టోబర్: వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. అందరినుండి మంచి ప్రోత్సాహం ఉంటుంది. తోబుట్టువుల నుండి అనుకూల వాతావరణం. పిల్లల విషయాలు కూడా సంతోషాన్నిస్తాయి.

నవంబర్: మీ హెూదా, గౌరవం పెరుగుతాయి. స్నేహితులనుండి లాభాలు, వ్యాపారవృద్ధి, శత్రువుల పతనం, ధైర్యం మరియు అదృష్టాన్ని పెంచడం, శుభవార్త రాక, ప్రభుత్వసాయం వస్తుంది.

డిసెంబర్: మంచి సామాజిక జీవితం. సంగీతం, కళలు మొదలైన సృజనాత్మక విషయాలలో సమయాన్ని వెచ్చించే అవకాశం ఉంది.

జనవరి: విలాసాలను అనుభవిస్తారు. సమస్త కోరికలు నేరవేరే అవకాశం ఉంది. ఆస్తి, పేరు, కీర్తి మంచి ఆదాయం, కుటుంబ ఆనందం, మంచి ఆరోగ్యం కలుగుతాయి.

ఫిబ్రవరి: భార్యాపిల్లలతో సమయాన్ని గడపటానికి ఇష్టపడతారు. కొత్త స్నేహితులను సంపాదించుకుంటారు. ఆనందకరంగా ఉంటారు. పిల్లల విషయంలో కూడా సంతృప్తికరంగా ఉంటారు.

మార్చి: విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధిస్తారు. స్వయం వృత్తుల వారికి అనేక రకాల ప్రోత్సాహకాలు వస్తాయి. స్నేహితులు, పెద్దలు సలహాదారులు మీకు విలువ ఇస్తారు, మీతో మంచిగా ఉంటారు.







# బల్లి, తొండ శరీరముపై పడిన ఫలితములు

**స్త్రీలకు** :- మేలిముసుగుపై-వైధవ్యం, జడపై-భర్తకు కీడు, చెంపలు - శుభం, తొడలు - వ్యభిచారం, యోని - సంతానం

**పురుషులకు** :- తలపాగా, టోపీ మొదలగు వానిపై-కీడు, జుట్టుపై-కష్టాలు, చెంపలు - బంధు పీడ, దిగులు, తొడవెనుక - విషభయం, ముందు - సుఖం, మొదళ్ళు - బలహాని, శిశ్నాగ్రం - దాంపత్యహాని, వృషణములు - దొంగతనం.

**ఉభయులకు** :- తలమధ్య-రోగం, కుడిప్రక్క-సోదరహాని, మాడుపై-భయం, మాడువెనుక-సంపద, మాడుపట్టు, ఎడమ-మేనమామకుకీడు, ముఖంఎగువ-ధనలాభం, తలపై-సాధారణ కలహం,ముంగురులు-హాని, కేశవముల కొసలు-అనాయాస మరణం, చెవి-దుర్వార్త, కనుబొమ్మలపై -ధనలాభం, భ్రూమధ్యం-కీడు, కలహం, కుడికన్ను-ఓటమి, ఎడమకన్ను-అవమానం, ముక్కు-కార్యహాని, ముక్కుకుప్రక్కల-మిత్రలాభం,మీసం -అధికారలాభం,పైపెదవి-భూలాభం, ఖర్చులు, క్రిందిపెదవి-సుఖభోజనం,నాలుక-విద్య,గడ్డం-అపమృత్యువు, కారాగారం, మెడవెనుక-మరణ భయం, ముందు-ప్రమాదభయం, గొంతు-సంకటం, రొమ్ము-జయం, గుండె-భయం, బొడ్డుకుపైన-పుత్రలాభం, దిగువ-రోగం, బొడ్డు-భయం, పార్శ్వం-ఆరోగ్యం, భుజములు-సహాయం, రెక్కలు-కార్యహాని, మోచేయి-ఒంటరితనం, మణికట్టు-అవమానం, అరచేయి-ధనలాభం, గోళ్లు-జంతు భయం, వీపు-శత్రుభయం, వెన్నెముక-పిశాచభయం, చంకలు-ప్రేత భయం, నడుమువెనుక-వస్త్రలాభం, పిరుదులు-శయ్యాలాభం, గుదం-ఆయుధలాభం, మోకాలు-వాహనలాభం, పిక్కలు-కార్యానుకూలం, పాదంఎముక- కార్యహాని, పాదం-ప్రయాణం, వ్రేళ్లు-రోగం, అరికాళ్లు-రాజ్య లాభం. శరీరముపై బల్లి లేదా తొండపాటు కలిగిన వెంటనే శిరస్నానం చేయవలెను. ఇష్టదైవము ముందు నువ్వులనూనె/ఆముదంతో దీపం వెలిగించవలెను. ఉప్పు నివేదనగా ఉంచి దోషపరిహారార్థమై భక్తిశ్రద్ధలతో ప్రార్థించవలెను. కంచి క్షేత్రములోని బంగారు బల్లిని, వెండి బల్లిని స్పర్శించిన వారిపై దోషములుకలుగవని లోకోక్తి.

**పిల్లి శకునము**:- ప్రయాణమై పోవునప్పుడు పిల్లి ఎదురుగా వచ్చిన యెడల కార్యనాశనము, రెండు పిల్లులు లేక పిల్లి నోటన ఎలుకను కరుచుకుని వచ్చిన కార్యజయము. ముఖము తుడుచుకొనుచూ వచ్చినా బంధువులు ఇంటికి వస్తారని సూచన.






# కన్యా రాశి ఫలం

ఉత్తర: 2,3,4 హస్త: 1,2,3,4 చిత్త: 1,2వ పాదములు

ఆదాయం-5, వ్యయం-5, రాజపూజ్యం-5, అవమానం-2

ఈరాశి వారికి ప్రారంభం లగాయితూ అన్నివిధాలుగా బాగుండును స్థిరాస్తిని అభివృద్ధి చేయుదురు. వృత్తి, వ్యాపారాలలో లాభించి, రాణించుట జరుగును. గృహములో వివాహాది శుభకార్యములు నెరవేరును. విద్య, ఉద్యోగాదుల నిమిత్తం విదేశాలకు వెళ్లుట జరుగును. గృహనిర్మాణం చేయుదురు. కోర్టు వ్యవహారాలు, పెండింగ్ కేసులు పరిష్కారమునకు వచ్చి జయము చేకూరును. తలంచిన కార్యములు నెరవేరును. ధన, గౌరవాదులకు లోటుండదు. చర్మ సంబంధమైన బాధలు తొలగును. భార్యకు అనారోగ్యం, శస్త్ర చికిత్స, ప్రయోగదోష బాధలు,నరఘోష ఎక్కువగా ఉండును. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండును. లా, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులు శ్రద్ధగా చదివిన ర్యాంకులు వచ్చును. విదేశములకు వెళ్లు అవకాశం కలుగును. ఉద్యోగస్తులకు గౌరవ మర్యాదలకు లోటు ఉండదు. అనుకూల ప్రదేశములకు ట్రాన్స్‌ఫర్లు జరుగును. నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చును. వ్యవసాయదారులకు పంటలు బాగా పండి లాభించును. ఇదివరలో ఏర్పడిన నష్టములు భర్తీ అవును. ఋణములు తీర్చుదురు వ్యాపారస్తులకు నూతన ఏజన్సీలు కలసివచ్చును. క్రయవిక్రయాలు బాగా జరిగి లబ్ది చేకూరును. సరుకులు నిల్వచేయువారికి మిక్కిలిగా లాభించును. కళాకారులు, కళారంగంలో ఉన్న వారికి ప్రతిభకు తగ్గ గుర్తింపు వస్తుంది. సినీ నిర్మాతలు విశేష లాభములు పొందెదరు. కాంట్రాక్టర్లకు పెద్దకాంట్రాక్టులు వచ్చును. పనులు బాగా జరుగును. రాజకీయనాయకులకు పెద్దపదవులు వరించును. ప్రజలలో వారికి ఆదరాభిమానాలు, పలుకుబడి, గుర్తింపు ఏర్పడును. ప్రజలచే సన్మానములు పొందెదరు. ఈ రాశి స్త్రీలకు అన్ని విధములుగా ప్రేమ వ్యవహారములు అనుకూలించుట, కోరుకున్న వ్యక్తులతో వివాహం జరుగును. కుటుంబసభ్యులతో ఆనందంగా ఉంటారు. ఈరాశివారికి కొత్త ఆలోచనలు, విశాల దృక్పథం, సృజనాత్మకతవంటి విషయాలు ప్రభావితం అవుతాయి. వ్యాపారస్థులు కఠినమైననిర్ణయాలతో రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధపడతారు. అన్నింటా విజయం బంధుమిత్రులతో సత్సంబంధాలు కలిగియుండుట విశేషం. వృత్తి వ్యాపారాలలో ప్రత్యర్థులతో పోటీపడి ముందుకు దూసుకుపోతారు. కుటుంబసభ్యులు, బంధువులతో సుఖసంతోషాలు పంచుకుంటారు. క్రమశిక్షణ, పనినైపుణ్యం కారణంగా విదేశాలకు వెళ్లే అవకాశం ఉంది. చాలా ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొనాల్సి రావచ్చు. కామోద్రేకానికి గురి అయ్యే అవకాశం ఉంది. ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '5'

ఏప్రిల్: జననేంద్రియాలు, పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన రుగ్మతలు, ప్రయాణంలో సమస్యలు, జీవితభాగస్వామికి బాధ. అధికారం లేదా ప్రభుత్వం నుండి గుర్తింపు లేదా ప్రతిఫలం వస్తుంది

మే: అన్ని ప్రయత్నాలలో విజయం వరిస్తుంది. వ్యాపారం పెరుగుతుంది. జ్ఞానం వృద్ధి చెందుతుంది. చదువులో పురోగతి, వాహనం, సంపద, విలాసవంతమైన జీవితం వంటి సౌకర్యాలతో జీవనశైలి సంపన్నమవుతుంది.

జూన్: ప్రభుత్వం నుండి సత్కార పురస్కారాలు లభిస్తాయి. దూరప్రాంత ప్రయాణాలు అనుకూలిస్తాయి. చదువులో వృద్ధి కనిపిస్తుంది. ఆధ్యాత్మిక విషయాలలో దానధర్మాలలో మునిగి ఉంటారు

జులై: సంపద, కీర్తి పెరుగుతుంది. స్నేహితుల నుండి మద్దతు ఉంది ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. గృహవిషయాలకు మరియు సంబంధాలకు మంచిది. ఆర్థిక సమస్యలనుండి బయటపడతారు.

ఆగస్టు: అధిక ఆదాయాన్ని పొందుతారు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. విదేశీ పర్యటనలో అనవసరమైన ఖర్చు మరియు డబ్బు వృధా అవుతుంది.

సెప్టెంబర్: సంపద, ఆనందం, విద్యలో విజయం, వివాహ అవకాశం వినోదం మరియు వ్యాపారంలో వృద్ధిని పెంచుతుంది. ఇతరులను శాసించాలనే దృక్పథం వీడితే మరిన్ని సమస్యలు తగ్గించుకోవచ్చు

అక్టోబర్: ఆత్మవిమర్శ చేసుకుని ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నం చేయాలి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. శత్రువులను విస్మరించడం మంచిది. ఆయుధాల వలన, చెడు సావాసాల వలన ముప్పు ఉంది.

నవంబర్: ఈనెల శుభ ఫలితాలను తెస్తుంది, మంచి ఆరోగ్యాన్ని, మరిన్ని ఆదాయ అవకాశాలను అందిస్తుంది. రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు అనుకూలమైన సమయం.

డిసెంబర్: అధికారం, సమాజంలో ఉన్నతస్థానం లభిస్తుంది.

జనవరి: ఆరోగ్యసమస్యల గురించి నిరంతరం భయం. కొంత మానసికక్షోభ, మార్గావరోధాలను నిరోధించుటకు దూర ప్రయాణాలు మానండి.

ఫిబ్రవరి: నెలమొదట్లో స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు మంచిదికాదు. వృత్తివ్యాపారాలలో ఇతరులు ఆధిపత్యం ప్రదర్శిస్తారు.

మార్చి: ప్రయాణంలో సమస్యలు, ఖర్చులు పెరగడం, ప్రేమ విషయాలలో అసంతృప్తి కలుగుతుంది. జీవిత భాగస్వామి, పిల్లలతో సమయం కేటాయించుకుని మెరుగైన సంభాషణను ఏర్పరచుకోవాలి

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు
శ్రీ క్రోధి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు

గుంటూరు, తెనాలి, నరసరావుపేట జిల్లా రిజిస్ట్రార్లు
జాయింట్ సబ్ రిజిస్ట్రార్లు & సబ్ రిజిస్ట్రార్లు, కార్యాలయ సిబ్బంది

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| గుంటూరు | నల్లపాడు | తెనాలి | రేపల్లె | దుగ్గిరాల | చిలకలూరిపేట | అమరావతి | బాపట్ల |
| కొరిటెపాడు | మంగళగిరి | తెనాలి వెస్ట్ | కొల్లిపర | అమర్తలూరు | నర్సరావుపేట | గురజాల | కాకుమాను |
| ప్రత్తిపాడు | తాడికొండ | పొన్నూరు | కొల్లూరు | భట్టిప్రోలు | సత్తెనపల్లి | క్రోసూరు | పెదకూరపాడు |
| పెదకాకాని | చేబ్రోలు | చెరుకుపల్లి | మంతెనవారిపాలెం | వినుకొండ | మాచర్ల | పిడుగురాళ్ళ | ఫిరంగిపురం |

# తులా రాశి ఫలం

చిత్త: 3,4 స్వాతి: 1,2,3,4 విశాఖ: 1,2,3 పాదములు

ఆదాయం-2, వ్యయం-8, రాజపూజ్యం-1, అవమానం-5

ఈరాశి వారికి ధనం ఎంత సంపాదించినా ఆదాయమునకు మించి ఖర్చులు కనిపించుచుండును. తలచిన కార్యములకు ఆటంకములు, వృత్తి, వ్యాపారములలో కలసిరాకపోవుట, నమ్మినవారి వలన దగాలు, మోసపోవుట,చోరభయం,ఎంతమంచిగా వ్యవహరించుకుందామనుకున్నా పేచీలు, వివాహాది శుభకార్యములకు ఆటంకములు, కాలయాపన, ఇదివలో సంపాదించినది, దాచుకున్న సొమ్ము దొంగలపాలగుట, అధికారుల వలన భయం, కోర్టు వ్యవహారములలో యిరుక్కొనుట, పిత్రార్జిత ఆస్తులు అమ్ముట, సంతాన సంబంధమైన సమస్యలు, బంధుమిత్ర వైషమ్యములు, ఇతరుల వ్యవహారములలో కలుగజేసుకొనుట వలన అపనిందలు, మనశ్శాంతి లేకపోవుట, శరీర ఆరోగ్యము బాగుండకపోవుట, పనిముట్ల వలన దెబ్బలు తగులుట, ఎముకలు విరుగుట జరుగును. విద్యార్థులకు విద్యయందు ఆసక్తి తక్కువగా యుండును. శ్రద్ధగా పట్టుదలతో చదివినగాని పాసగుట కష్టము. ఉద్యోగులకు బాధ్యతలు ఎక్కువై పని ఒత్తిడి, యిష్టములేని ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్లు జరుగును. ప్రైవేటుసంస్థలలో పనిచేయువారికి తరచుగా మార్పులు వచ్చును. వ్యవసాయదారులకు రెండు పంటలలోను ఆశించిన దిగుబడి, ఆదాయము రాదు. పెట్టుబడులు ఎక్కువగును. ఋణములు తీసుకొనుట జరుగును. వ్యాపారులకు భాగస్వామ్యులతో భేదాభిప్రాయములు వచ్చి విడిపోవుట, సరుకులు నిల్వచేయుట వల్ల నష్టాలు కలుగును. పెద్దవ్యాపారాల జోలికి వెళ్లకుంటే మంచిది.

పంచమస్థానమైన కుంభరాశిలో శని సంచారం అనుకూలమైన ఫలితాలనిస్తుంది. దీని ప్రభావం వలన వృత్తివ్యాఆపారాలు, కుటుంబ, విద్యా విషయాలలో అపారమైన వృద్ధి కలుగుతుంది. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో అష్టమ స్థానమందు గురుడు వక్రం ధనవ్యయం. ఆరోగ్య విషయాలలో దృష్టి ఉంచాలి. రాహుకేతువుల సంచారం కలిసొచ్చే అంశం. శత్రుజయం, ఆకస్మిక ధనలాభాలు, ఆరోగ్య పరిపుష్ఠి, ఉద్యోగ వృత్తి విషయాలలో ముందంజ, కొత్త పథకాలను అన్వేషించి అనుసరిస్తారు. యంత్ర సామగ్రి, పనిముట్లు వ్యాపారం వారికి సామాన్య ఫలితాలు. రైస్ మిల్లర్లు నూతనపనిముట్లు వాడటం, నవీన యాంత్రీకరణ క్రమబద్ధం చేస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో కళ్యాణవేదికల అలంకరణలవారు, పువ్వుల వ్యాఆరులు అధిక ధనాదాయాన్ని పొందుతారు. చిత్రనక్షత్రంవారి సంతానం సృజనాత్మకత సాధిస్తారు. స్వాతినక్షత్రం వారికి సర్వత్రా అనుకూలం. విశాఖ నక్షత్రం వారికి కుటుంబ వృద్ధి. ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '6'

ఏప్రిల్: ఆర్థికవృద్ధి, ఇతరులపై పట్టు సాధించుట, వృత్తివ్యాపారాలు కలిసివస్తాయి. ఉద్యోగులకు అనుకూల సమయం. సమాజంలో ఆదరణ పెరుగుతుంది. సాంఘికసంబంధాలు మెరుగవుతాయి.

మే: స్వస్థానం విడిచి వేరేచోట ఉండవలసి రావచ్చు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కలహాలను నివారిస్తారు.

జూన్: ఈనెల ప్రారంభంలో విశేష ఫలితాలు తదుపరి సామాన్యం. కోపతాపాలను, ఆవేశాన్ని అదుపులో ఉంచుకోవాలి.

జులై: విద్య, వృత్తిపరంగా ముందంజ, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి అందరి మన్ననలను పొందుతారు. కొత్త ఉద్యోగంలో చేరే అవకాశం ఉంటుంది. ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తారు.

అగస్టు: ఏకాదశస్థానమందు రవి,బుధ,శుక్రులు అత్యంత యోగప్రదులు ఈసమయంలో కొత్తఆలోచనలు ప్రణాళికలతో భవిష్యత్తుకు ముందంజ వేస్తారు. అనేక రకాలుగా ఆర్థిక వృద్ధి. ఋణవిమోచన కలుగుతుంది.

సెప్టెంబర్: రాజకీయఎదుగుదలకు మంచితరుణం. స్థానికసమస్యలకు న్యాయస్థానమును ఆశ్రయిస్తారు. వస్తుభూషణములు కొంటారు.

అక్టోబర్: మిత్రులతో ఆనందంగా గడిపే సమయం, కుటుంమున వంశోద్ధారకులు ఆవిర్భవిస్తారు. గృహమున మంగళతోరణములు, కుటుంబ వాతావరణం అనుకూలం. ఆర్థికవికాసం కలుగుతుంది.

నవంబర్: మంచి ఆరోగ్యం, ఆధ్యాత్మిక వాతావరణం, బంధు మిత్రులతో సత్సంబంధాలు ఏర్పరచుకుంటారు. సంతానాకిని వివాహవిషయాలలో పురోగతి ఉంటుంది.

డిసెంబర్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకుని, వక్తృత్వపు పోటీల్లో, పోటీ పరీక్షల్లోనూ విజయం సాధిస్తారు. వ్యవసాయదారులకు అధికదిగుబడుల వల్ల అధిక ఆదాయం. అన్ని వృత్తులవారికి అనుకూలం

జనవరి: రావలసిన బాకీలు వసూలు అవుతాయి. సోదర వర్గం వారి అండదండలు ఉంటాయి. ధైర్య ప్రణాళికలతో చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం చేస్తారు. కోర్టువిషయాలు అనుకూలం

ఫిబ్రవరి: మిత్రులతోనూ, బంధువులతోనూ అవగాహనాలోపం వలన చిక్కులు. ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉంటుంది. వైద్య సహాయం అవసరం అవుతుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. ధనానికి లోటుండదు.

మార్చి: ఆదాయవనరులు పెరుగుతాయి. ఇతరదేశాలకు వెళ్లే ప్రయత్నాలు కలిసివస్తాయి. పిల్లల చదువుల విషయంలోనూ ఉత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది.




భట్టిప్రోలు గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు
ఉగాది
శుభాకాంక్షలు
దారా రవికిరణ్మయి-చెన్నయ్య
సర్పంచ్, భట్టిప్రోలు గ్రామ పంచాయితీ
కార్యదర్శి, పాలకవర్గం & సిబ్బంది


తాడికొండ ప్రజలకు, అధికారులకు
ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
ఉగాది
శుభాకాంక్షలు
తోకల సరోజిని నరసింహారావు
సర్పంచ్
పాలకవర్గం, కార్యదర్శి & సిబ్బంది, తాడికొండ


శ్రీ క్రోధి
నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బంది
సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయం, చేబ్రోలు


Happy Ugadi
శ్రీ క్రోధి
నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బంది
సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయం, కంచికచర్ల


Happy Ugadi
శ్రీ క్రోధి
నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బంది
సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయం, నల్లపాడు


శ్రీ క్రోధి
నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బంది
సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయం, పెదకాకాని

# వృశ్చిక రాశి ఫలం

విశాఖ: 4 అనూరాధ: 1,2,3,4 జ్యేష్ఠ: 1,2,3,4 పాదములు

ఆదాయం-8, వ్యయం-14, రాజపూజ్యం-4, అవమానం-5

TV4 TELUGU నిజమే మా నైజం

ఈరాశి వారికి యోగ విషయములలో చాలా బాగుండును. ఏ వృత్తి ఉద్యోగాలలో ఉన్నవారికైనా సాంఘికముగాను, ధనగౌరవాదులలోనూ ఎట్టి లోటు ఉండదు. ఉద్యోగులకు ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు జరుగును వివాహాది శుభకార్యములు నెరవేరును. వ్యాపారులకు క్రయవిక్రయాలు జరిగి లాభాలు వచ్చును. బాకీలు వసూలు అవుతాయి. తలపెట్టిన కార్యక్రమాలు జయప్రదం అవుతాయి. వాహనప్రాప్తి. బంధుమిత్రులు కలియుట, నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడును. మధ్యమధ్యలో ఊహించని చిక్కులు, అనారోగ్యం, నిరుత్సాహం ఏర్పడును. అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. విద్యార్థులకు అనుకూలం. ఉద్యోగులకు పైఅధికారుల యొక్క స్నేహలాభములు, అనుకూల ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్లు జరుగును. వ్యవసాయదారులకు పంటలు బాగా పండి లాభించును. ఎరువులకు, క్రిమికీటకాదుల నివారణకు, క్రిమిసంహారక మందులకు పెట్టుబడులు ఎక్కువగును. నూతనంగా వ్యాపారం ప్రారంభిచుటకు అనుకూల సమయం. ఎన్నో యేళ్లుగా పట్టిపీడిస్తున్న న్యాయసమస్యలు కొలిక్కి వచ్చి పరిష్కారమవుతాయి. సమృద్ధికి లోటు లేదు కానీ ఎదుగుదల అయితే సామాన్యంగా ఉంది. రాహుకేతువుల సంచారంవల్ల ఈయేడాది మానసిక వత్తిడి, ఇబ్బందులను కలుగజేస్తుంది. వృత్తివ్యాపారాలలో అధిక ఆదాయం వచ్చే అవకాశం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గతంకంటే ఇబ్బడిముబ్బడిగా ఆదాయం వస్తుంది. బిల్డర్లకు ఆదాయంలో వృద్ధి కనపడుతుంది. కుజ వక్రం వల్ల కలుగు ఆకస్మిక ప్రమాదాలకు గురికాకుండా ఉండుటకొరకు అప్రమత్తత అవసరం, దూర ప్రయాణాలు మానడం మంచిది. రుద్రాభిషేకంచేయుట విష్ణు సంబంధ స్తోత్రములు పఠించుట వలన మంచి జరుగును. అన్ని రకాల వ్యాపారులకు సామాన్య లాభాలుంటాయి. గణపతి, సుబ్రమణ్య స్వామి ఆరాధన, దుర్గా మాత మరియు శివారాధన, ఆంజనేయ స్వామి స్తోత్రములు పఠించిన మంచి జరుగును. కళాకారులు, కళారంగంలో ఉన్నవారికి వ్యయప్రయాసలు కలిగినా ప్రతిభకు తగిన గుర్తింపు మరియు బహుమతులు పొందుటకు ఆలస్యం అగును. జ్ఞాపికలు పొందుట, సన్మానములు జరుగును. రాజకీయనాయకులకు పదవులలో మార్పులు ప్రజలలో వ్యతిరేకత కనిపించును. ధనాదాయం బాగున్నా మనశ్శాంతి ఉండదు. ఈరాశి స్త్రీలకు వివాహవిషయములలో ఆటంకములు ఏర్పడి కొంత ఆలస్యమైనా వివాహము జరుగును. భార్యాభర్తలు కొంతకాలము విడిగాయుండుట, ఎడబాటు, కుటుంబ చిక్కులు ఎక్కువగుట, సంతాన సమస్యలు ఉండును. ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '9'

ఏప్రిల్: ఆరోగ్య విషయాల్లో ఉపశమనం, ప్రయత్నాలు ఫలిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకూలం. ఆనందకరమైన వాతావరణం.

మే: ఆరోగ్యం సామాన్యం, పిల్లలతో సమస్యలు, కుటుంబ సభ్యులతో వాదనలకు దిగవద్దు. చెడుసావాసాలకు దూరంగా ఉండాలి. విద్యార్థుల ప్రయత్నాలు కార్యరూపం దాల్చకపోవచ్చు.

జూన్: చదువు విషయంలో మరింత కృషి, శ్రద్ధ అవసరం, విజయం అన్ని ప్రయత్నాలలో అనుసరిస్తుంది. పెట్టుబడులకు సరైన సమయంకాదు. దూర ప్రయాణాలకు అనుకూలం కాదు. శత్రువర్గం పెరుగుతుంది.

జులై: వాహనం, సంపద మరియు విలాసవంతమైన జీవితం వంటి సాధారణ సౌకర్యాలతో జీవనశైలి సంపన్నంగా ఉంటుంది. మీ శ్రమకు తగిన విధంగా ఆదాయం కూడా తగినంతగా చేకూరుతుంది.

ఆగస్టు: వృత్తి వ్యాపారులకు అనుకూలం, చదువులో పురోగతి ఉంటుంది జ్ఞానం వృద్ధి చెందుతుంది. అనేక విధాలుగా ప్రయోజనాలు పొందుతారు ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం, ఇతరులతో పిడివాదనలు వద్దు.

సెప్టెంబర్: ఆశయసిద్ధి, అప్పుల ఊబినుండి ఉపశమనము, ఆర్థిక స్థిరత్వము, అందరికీ ప్రయోజనకారిగా ఆదర్శంగా ఉంటారు. వస్తు, వస్త్ర, ఆభరాలు కొనుగోలు చేస్తారు. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి.

అక్టోబర్: ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. గృహనిర్మాణాలు కలిసివస్తాయి. వృత్తిలో లాభం అఖండైశ్వర్యాలు కలుగుతాయి.

నవంబర్: కుటుంబంతో ఆనందంగా గడుపుతారు. తలవని తలంపుగా బంధువులు, మీకిష్టమైనవారు మిమ్మలను కలుస్తారు.

డిసెంబర్: ధనం నిల్వ చేస్తారు, కళత్ర పుత్రులతో సుఖ జీవనం. కుటుంబ వాతావరణం బాగుంటుంది. ఆరోగ్యం, తోబుట్టువులతో సత్సంబంధాలు. వారి, సంతాన ఉన్నతికి కృషి చేస్తారు.

జనవరి: న్యాయస్థానాలచుట్టూ తిరగడం, ధనవ్యయం బంధన యోగం నుండి సుబ్రహ్మణ్య ఆరాధన, అభిషేకం చేయండి.

ఫిబ్రవరి: వ్యవసాయం ఫలించి ధనాగమనం, కొత్తగా పారిశ్రామిక సంస్థలలో పెట్టుబడులు లేక వాటాలు తీసుకోవడం జరుగుతుంది కుటుంబంలో వంశోద్ధారకుడు పుట్టే అవకాశం ఉంది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చే అవకాశం ఉంది.

మార్చి: తాత్కాలికంగా తక్కువ సమయంలో లాభాలు వచ్చే వ్యాపారాలు చేస్తారు. స్టాక్ మార్కెట్, షేర్ల వ్యాపారాలు కలిసిరావు అధికంగా వృధాగా ధనం వెచ్చించవలసి రావచ్చు. మనస్సు నిలకడగా ఉండదు. అనేక రకాలుగా ఆలోచనలు చేస్తారు.






# వివాహాది శుభ ముహూర్తములు

(ఈ ముహూర్తములను దేశాంతర సంస్కార నిర్ణయములచే ఆయా పట్టణములలో నివసించువారు సరిచూచుకొనవలెను)

ఈ క్రోధినామ సంవత్సరంలో దోషరహితమైన, బలమైన ముహూర్తములు లేవు. ఉన్నంతవరకు తెలిపినాము. ముహూర్తసమయమునకున్న నక్షత్ర పాదమును బట్టి చంద్రుని మేము మాసవారీగా తెలిపిన నవగ్రహముల పాదప్రవేశములను ఆరాశులలో వేసుకుని చక్రము వేసి చూచుకొనవలెను. ముఖ్యముగా మృత్యుపంచకం, అగ్నిపంచకం, రోగ లేక వసుపంచకములు లేకుండా వ్యాపారమునకు రాజపంచకము, గృహప్రవేశమునకు చోరపంచకము, ఏకవింశతి దోషములు లేకుండా లగ్నమున శుభగ్రహములు ఉన్నవి. సాధ్యమైనంతవరకు బలమైన శుభముహూర్తములు నిర్ణయించుట మంచిది. మీన, చైత్రము ఉపనయనమునకు మంచిది. వివాహమునకు రెండవపక్షముగా గ్రహించవలెను.

బ్రహ్మీ ముహూర్తము వివాహమునకు ప్రశస్తమైనది. శుభముహూర్తమునకు రెండవ పక్షముగా గ్రహించవలసిన విషయాలు :- శుభగ్రహములతో కూడిన రాహుకేతువుల ముహూర్తలగ్నములను మతాంతరమైనవాటిని ఆది,సోమ,మంగళవారం తెల్లవారుఝాము ముహూర్తములు షష్టమమున,అష్టమమున ఉన్న గ్రహముల స్వక్షేత్ర స్థితి శుభగ్రహములున్నవి లగ్నమున చంద్రుడు, అష్టమున కుజుడు ఉన్నవి. గృహారంభ, గృహప్రవేశములకు చక్రశుద్ధులు కానివి-గృహప్రవేశమునకు మధ్యమ నక్షత్రములైన పుష్యమి, స్వాతి, శ్రవణా నక్షత్రములు మాస దోషమున్న (చైత్రం, జ్యేష్టం, ఆశ్వయుజం, మార్గశిరం) అత్యవసర గృహారంభములకు రవి సంక్రమణ ప్రవేశమున దేవీనవరాత్రులు, నెల గంట పెట్టిన తర్వాత ఆనెలలో రాసిన ముహూర్తములు రెండవ పక్షముగా గ్రహించవలెను. భరణి, కృత్తిక, ఆరుద్ర, ఆశ్లేష, పుబ్బ, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాడ, పూర్వాభాద్ర నక్షత్రములు గృహారంభ, గృహప్రవేశములకు పనికిరావు. హస్తానక్షత్రములో గృహప్రవేశము చేసినయెడలగృహము అన్యాక్రాంతమగును.

ఏప్రియల్ 9: నూతన వస్త్రధారణ, అధికార దర్శనం, క్రొత్త పుస్తకములకు
12 శుక్రవారం: నామకరణం, అక్షరాభ్యాసం,ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, వివాహం గృహారంభం, గర్భాదానం, 13 వివాహం, గర్భాదానం
14 - నామకరణం, ఊయల, గాజులు, అన్నప్రాసన, క్రయ విక్రయం, నూతులు, బోర్లు వేయుటకు, 15-నామకరణం,ఊయల,గాజులు, అన్నప్రాసన, ఉపనయనం, వ్యాపారారంభం, గృహారంభం 17 - నూతులు, బోర్లు త్రవ్వుటకు, ఉపనయనం.
18 - వివాహం, గర్భాదానం. 19 - నామకరణం, ఊయల, గాజులు, అన్నప్రాసన, క్రయవిక్రయం, నూతులు, బోర్లుత్రవ్వుటకు,అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, దేవతాప్రతిష్ఠ, గృహారంభం. 20-ఊయల, అన్నప్రాసన, గాజులు, వ్యాపారారంభం, నూతులు, బోర్లు త్రవ్వుటకు, వివాహం, గర్భాదానం, గృహారంభం,
21-నామకరణం, ఊయల, గాజులు, అన్నప్రాసన, వ్యాపారం, నూతులు, బోర్లు, వివాహం, గర్భాదానం, 22-నామకరణం, ఊయల, గాజులు, అన్నప్రాసన, క్రయ విక్రయం, నూతులు, బోరింగులు,గర్భాదానం, గృహప్రవేశం. 24-నామకరణం, ఊయల, గాజులు, అన్నప్రాసన, వ్యాపారం, నూతులు,బోరింగులు, అక్షరాభ్యాసం, వివాహం, దేవతాప్రతిష్ఠ, గృహారంభం, క్రయవిక్రయం. 26-గాజులు,నామకరణం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, దేవతాప్రతిష్ఠ, గృహారంభం, గర్భాదానం, గృహప్రవేశం.

మే 10,12,13,16,17,18,19,20,23,30: నామకరణం,ఊయల,గాజులు,అన్నప్రాసన, క్రయవిక్రయం, నూతులు, బోర్లుత్రవ్వుట. 29-ఊయల,గాజులు, క్రయవిక్రయాలు.

జూన్ 2: నామకరణం, ఊయల, గాజులు, అన్నప్రాసన,క్రయవిక్రయం,నూతులు, బోర్లుత్రవ్వుట, 9,10,12: నామకరణం, ఊయల, గాజులు, అన్నప్రాసన, వ్యాపారం 15:నామకరణం,ఊయల,గాజులు,అన్నప్రాసన,క్రయవిక్రయం, జూన్ 17,20,22,24,27: క్రయవిక్రయం,ఊయల,గాజులు,అన్నప్రాసన,క్రయవిక్రయం, జూన్ 26,29,30: ఊయల,గాజులు,అన్నప్రాసన,క్రయవిక్రయం.

జులై 7,10,12,13,14,15,22,28: ఊయల,గాజులు,అన్నప్రాసన,క్రయవిక్రయం, నామకరణం, జులై 24: గాజులు, క్రయవిక్రయం

ఆగస్ట్ 5: గర్భాదానం, 7: వివాహం, గర్భాదానం, గృహప్రవేశం, గృహారంభం 8:నామకరణం,అన్నప్రాసన,వ్యాపారం,వివాహం,గృహారంభం,గృహప్రవేశం,గర్భాదానం 9,10: నామకరణం, అన్నప్రాసన, వ్యాపారం, వివాహం, గృహారంభం, గర్భాదానం, గృహప్రవేశం. 11,15: వివాహం,గృహారంభం,గర్భాదానం, 13:వివాహం,గృహారంభం 16: గర్భాదానం 17: ఉయ్యాల, గాజులు, వ్యాపారం, వివాహం, గృహారంభం.
18: నామకరణం, గాజులు,వివాహం,గృహారంభం,గర్భాదానం 19: నామకరణం, గృహారంభం,గర్భాదానం, 20:వివాహం,గృహారంభం,గృహప్రవేశం, 22: వ్యాపారం గాజులు, నామకరణం,వివాహం, గృహారంభం,గృహప్రవేశం, 23: వివాహం గర్భాదానం,గృహారంభం, 24: వివాహం,గర్భాదానం, 26:గర్భాదానం,28:నామకరణం గాజులు,వ్యాపారం,గృహారంభం,గృహప్రవేశం, గర్భాదానం.

సెప్టెంబర్ 4,6,7,8,12,13,15,16 : నామకరణం,అన్నప్రాసన,ఉయ్యాల,గాజులు, క్రయవిక్రయం

అక్టోబర్4 : ఉయ్యాల,గాజులు,వ్యాపారం,వివాహం,గర్భాదానం, 5:నామకరణం అన్నప్రాసన,ఉయ్యాల,గాజులు,వివాహం,గృహారంభం, గర్భాదానం,
7 :అన్నప్రాసన,గృహారంభం,వ్యాపారం,వివాహం, 9,12 :క్రయవిక్రయం ,వివాహం గర్భాదానం, 11: వివాహం,13:అన్నప్రాసన,గాజులు,వివాహం,వ్యాపారం,గర్భాదానం వ్యాపారం,14 : ఉయ్యాల,క్రయవిక్రయం,గర్భాదానం, 16: నామకరణం,ఉయ్యాల, గాజులు, వివాహం, క్రయవిక్రయం, గర్భాదానం, గృహప్రవేశం,17: క్రయవిక్రయం, వివాహం, గర్భాదానం, గృహప్రవేశం,20: వివాహం, 21: నామకరణం,అన్నప్రాసన ఉయ్యాల,గాజులు,వ్యాపారం,గృహారంభం,గృహప్రవేశం,క్రయవిక్రయం,గర్భాదానం 23: ఉయ్యాల,గాజులు,వ్యాపారం,గర్భాదానం,గృహారంభం, 24: ఉయ్యాల,గాజులు గృహారంభం,గర్భాదానం, 25: గాజులు,గృహారంభం, గృహప్రవేశం, 26: ఉయ్యాల గాజులు,వ్యాపారం,వివాహం,గర్భాదానం, 27: నామకరణం,అన్నప్రాసన,గాజులు వ్యాపారంవివాహం, గృహారంభం. (తదుపరి వివరాల కోసం పేజీ నెం.33 చూడండి)






# ధనూరాశి ఫలం

మూల: 1,2,3,4 పూర్వాషాడ: 1,2,3,4 ఉత్తరాషాడ: 1వ పాదములు

ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-7, అవమానం-5



ఈరాశి వారికి సంవత్సర ప్రారంభంలో తృతీయ స్థానమందలి కుజుడు ధైర్యాన్ని, ఉత్సాహాన్ని, ధనలాభాన్ని, సుఖాన్ని, ఎల్లప్పుడూ ఆరోగ్యాన్ని ఇస్తే ఇదే స్థానమందున్న శనైశ్చరుడు స్వస్థానమును పొందునట్టునూ, స్వబుద్ధిచే ఉపక్రమించిన కార్యములు సిద్ధించినట్లు చేయును. తృతీయస్థానమందలి కుజ శనుల స్థితిచేత, సోదరులతో సత్సంబంధాలను, ధైర్యాన్ని సూచిస్తూ, సంవత్సరారంభంలో సమస్యలు ఉన్నా క్రమేపీ శాంతిస్తాయి. వీరు కార్య-భారాన్ని వహించి ధైర్యంగా నిర్దిష్ట లక్ష్యాలను సాధించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. వ్యాపార విధానాలపై భాగస్వామ్యులపై నియంత్రణ కలిగి కఠినమైన నిర్ణయాలను తీసుకుని వ్యాపారసంస్థల ఎదుగుదలకు కృషిచేస్తూ ముందుకు నడిపించగల శక్తి మరియు సామర్థ్యం కలిగి ఉంటారు. వాణిజ్యవేత్తలకు ఉత్పాదకత పెరగడం, ఆరోగ్యం మరియు స్వీయ-అభివృద్ధి లక్ష్యాలను మెరుగుపరుచుకునా గొప్ప అవకాశం లభిస్తుంది. విద్యార్థులు వైద్యవిద్యకు సంబంధించి కృషిచేసి విజయం సాధించగలుగుతారు. వైద్యులకు శాస్త్ర సాంకేతిక వృత్తి వారికి అనుకూల సమయం. వృత్తిలో రాణించి, విశేష ఆదరణ పొందుతారు. ప్రభుత్వ అధికారులు తీసుకునే నిర్ణయాలు ప్రజలకు అనుకూలంగా ఉంటాయి. వారి పని నైపుణ్యాలు మరియు వారి పైఅధికారులతో ప్రవర్తన కారణంగా ఉద్యోగోన్నతి అవకాశం ఉంది. రాజకీయనాయకుల నుండి ప్రశంసలు పొందుతారు. సాఫ్ట్‌వేర్‌రంగంలో పనిచేసే నిపుణులకు గుర్తింపు వచ్చి, వారిని విదేశాలకు పంపవచ్చు. వైద్యులకు వృత్తిరీత్యా ముందంజ, సంతృప్తికరమైన సమాజసేవను చేస్తారు. సంఘంలో ప్రముఖ స్థానంలో గౌరవప్రదంగా చలామణీ అవుతారు. ఆశించిన పనులు పూర్తవుతాయి. పేరు ప్రతిష్ఠలతో ముందంజ వేస్తారు. ఫైనాన్సు రంగ సంస్థల వారికి అధిక లాభాలతో బాకీలు వసూలు అవుతాయి. ఉద్యోగస్తులకు ఆర్థికంగా లోటుండదు. సహ ఉద్యోగులతో మర్యాద వహించడం మంచిది. రాహువు చతుర్థ స్థాన సంచార కాలం కావున ఆరోగ్యకరమైన అలవాట్లకు కట్టుబడి ఉండటం మంచిది. మూల నక్షత్రం వారికి జూన్, జులై, నవంబర్, మార్చి నెలలు అన్నివిధాలుగా బాగుంటుంది. మూలనక్షత్రంవారు అడ్డంకులను ఛేధించుటకు గణపతి ఆరాధన చేయాలి. పూర్వాషాడ వారి సంతానం వృద్ధి, చదువులో ముందంజవేయడాన్ని ఆస్వాదిస్తారు. ఉత్తరాషాడవారు ధైర్యంతో కార్యసాధన చేస్తారు. పూర్వాషాడ, ఉత్తరాషాడ నక్షత్రాల వారికి ఏప్రియల్, జులై, ఆగష్టు, నవంబరు, డిశంబరు, మార్చి నెలలు అన్ని విధములుగా బాగుండును. కనకధారా స్తోత్రం పఠించుట మంచిది.

ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '3'

ఏప్రిల్: ధైర్యంతో ప్రణాళికలు అమలుచేస్తారు. ప్రభుత్వం తరుపు నుండి సన్మానాలు జరుగుతాయి. గౌరవమర్యాదలు పెరుగుతాయి. తోబుట్టువులకు కలిసివస్తుంది. కుటుంబగౌరవం ఇనుమడిస్తుంది

మే: సంపదలు, స్థిరాస్తులు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతాయి. ధన,వస్త్ర లాభములు, ఇష్టకార్య సిద్ధి కలుగుతాయి. శ్రమకు తగిన ఫలితాలు చవిచూస్తారు. వృత్తిపరమైన వృద్ధి ఉంటుంది.

జూన్: ఆర్థికపరంగా చాలా అనుకూలమైన పరిస్థితి, కుటుంబపరంగా మద్దతు, సంతానం విషయాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పెట్టుబడులు మంచి ఫలితాలను ఇస్తాయి.

జులై: ఉద్యోగపరంగా గుర్తింపు సంతృప్తికరమైన జీవనం సాగిస్తారు. ధనానికి లోటుండదు, అప్పుడప్పుడు మానసికంగా క్షోభ, ఇబ్బందులు పడుతూ ఉంటారు. అదృష్టం మిమ్మల్ని వరిస్తుంది.

ఆగస్టు: భౌతికపరమైన సుఖాలను అనుభవిస్తారు. అన్నిరకాల రుగ్మతల నుండి బయటపడతారు. భూమిని కొనుగోలుచేస్తారు. గృహనిర్మాణం లేదా కొనుగోలు చేస్తారు. ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులూ ఉండవు.

సెప్టెంబర్: మీరు 10 మందికి అండగా ఉంటారు. భార్య, తల్లిదండ్రుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. కుజసంచారం దోష నివారణకు సుబ్రహ్మణ్య ఆరాధన, అభిషేకం, ప్రదక్షిణలు చేయాలి.

అక్టోబర్: ధైర్యం, ప్రణాళిక, పట్టుదలతో కార్యసిద్ధి కలుగుతుంది. అన్ని రకాల ప్రయత్నాలలోనూ జయం కలుగుతుంది. ఎంతటి కార్యాన్నైనా సులువుగా సాధిస్తారు. మంచి వక్తగా పేరు తెచ్చుకుంటారు.

నవంబర్: కార్యజయం, ధనాభివృద్ధి, ధనలాభం కలుగుతాయి.

డిసెంబర్: దూర ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. ఫ్లూ జ్వరాలు, కండరముల నొప్పులువంటి అనారోగ్యసమస్యలు వస్తాయి

జనవరి: అధికారహోదా పెరగటం, ఖర్చులు అధికం అవ్వడం ఆరోగ్యం సామాన్యం,గృహమున శుభకార్యాలు ఆలస్యమవుతాయి వృత్తి, వ్యాపార పరంగా అన్ని విషయాలు అనుకూలం.

ఫిబ్రవరి: కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో సత్సంబంధాలు, ధనాన్ని ఆకర్షిస్తారు, పిల్లలు విద్యలలో రాణిస్తారు. తోబుట్టువులతో ఆనందంగా గడుపుతారు.

మార్చి: మీనరాశిలో శుక్రుని వక్రం కారణంగా విద్యావిషయాలలో శ్రద్ధ అవసరం, చదువుల్లో క్రమేపీ రాణిస్తారు. శోభాయమానంగా, వాక్చాతుర్యంతో ఆధునిక సమాచారం, నవీన విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకుంటారు.






# వివాహాది శుభ ముహూర్తములు

నవంబర్ 3: ఉయ్యాల,గాజులు,వ్యాపారం,వివాహం,గర్భాదానం, గృహప్రవేశం గృహారంభం, 5,13: వివాహం,గృహారంభం, 6: ఉయ్యాల,నామకరణం, గాజులు, వ్యాపారం, వివాహం, గృహారంభం, 7: వివాహం, గర్భాదానం, గృహప్రవేశం, గృహారంభం, 9:ఉయ్యాల,గాజులు,వ్యాపారం,వివాహం,గృహారంభం,గృహప్రవేశం 10: ఉయ్యాల,గాజులు,వ్యాపారం,వివాహం,గర్భాదానం, గృహప్రవేశం,నామకరణం గృహారంభం, 11: గర్భాదానం, 12: వివాహం, గృహప్రవేశం, 14: అన్నప్రాసన, వివాహం, గృహారంభం, వ్యాపారం, 16: వివాహం, గృహప్రవేశం, 17: గాజులు, అన్నప్రాసన,వివాహం,గృహప్రవేశం,గృహారంభం,19:గృహారంభం,20:అన్నప్రాసన గాజులు,వ్యాపారం,గృహారంభం,గృహప్రవేశం,గర్భాదానం, 21:వ్యాపారం,గర్భాదానం 22, 24:వివాహం,గృహారంభం, 25: గృహప్రవేశం, గర్భాదానం

డిశంబర్ 4: వివాహం, గర్భాదానం, గృహప్రవేశం, గృహారంభం, 5: అన్నప్రాసన గాజులు,వ్యాపారం,వివాహం,గృహారంభం,గృహప్రవేశం, 6: గృహప్రవేశం,వివాహం గృహారంభం, 7: ఉయ్యాల,గాజులు,అన్నప్రాసన,వ్యాపారం,వివాహం,గృహారంభం గృహప్రవేశం,గర్భాదానం, 8: ఉయ్యాల,గాజులు,అన్నప్రాసన,వివాహం,గృహారంభం 9: గర్భాదానం,గృహప్రవేశం, 10: వివాహం,గృహారంభం, 11: అన్నప్రాసన,గాజులు క్రయవిక్రయం, వివాహం, గృహారంభం, ఉయ్యాల, 12: వివాహం, గృహారంభం

డిశంబర్ 14: వివాహం, గృహారంభం, గృహప్రవేశం 15: వివాహం, గృహారంభం, గృహప్రవేశం, వ్యాపారం 17: గృహారంభం, 18: వ్యాపారం, గృహప్రవేశం, 20: ఊయల, గాజులు, వివాహం క్రయవిక్రయం, గృహారంభం, 22: గాజులు, వ్యాపారం,గృహప్రవేశం, గృహారంభం 23: ఊయల,గాజులు,క్రయవిక్రయం, 25: ఊయల,గాజులు,వ్యాపారం, వివాహం గృహారంభం, 17: గృహారంభం

2025 జనవరి 1,2,3,4,11,12,17,19,20,22,24: అన్నప్రాసన,ఊయల, గాజులు, క్రయవిక్రయం, 30: వివాహం, గర్భాదానం, గృహప్రవేశం, గృహారంభం 31: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,ఉపనయనం,వివాహం,గృహారంభం, గృహప్రవేశం

ఫిబ్రవరి 2: అన్నప్రాసన, అక్షరాభ్యాసం,ఉపనయనం, గృహారంభం, గృహప్రవేశం ఊయల, వివాహం, 3: అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఉపనయనం, దేవతా ప్రతిష్ఠ గర్భాదానం,గృహప్రవేశం, 6: గర్భాదానం, 7,8: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,దేవతా ప్రతిష్ఠ, ఉపనయనం, వివాహం, గృహారంభం, గర్భాదానం, గృహప్రవేశం 9: ఊయల, గర్భాదానం, 10: అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఉపనయనం, దేవతా ప్రతిష్ఠ, గృహారంభం, గృహప్రవేశం, 12: వివాహం, గర్భాదానం, 13: ఊయల, గర్భాదానం, 14: ఊయల

(తదుపరి వివరాల కోసం పేజీ నెం.35 చూడండి)










# మకర రాశి ఫలం

ఉత్తరాషాఢ: 2,3,4 శ్రవణం: 1,2,3,4 ధనిష్ఠ: 1,2 పాదములు

ఆదాయం-14, వ్యయం-14, రాజపూజ్యం-3, అవమానం-1

TV4 TELUGU నిజమే మా నైజం

ఈరాశి వారికి సత్సంతానవృద్ధి, సంపదవృద్ధి, ఆర్థికంగా ఎదుగుదల ఆర్థిక పరిపుష్టి, స్టాక్‌మార్కెట్లను ఆకర్షించి విశేషమైన లాభాలను పొందే అవకాశం ఉంది. గృహమున ముఖ్యమైన శుభం జరుగుతుంది. బంధు మిత్రులందరూ సమాగమమవుతారు. నూతనంగా గృహమునందు భానుడుదయిస్తాడు. అన్నిరకాల వృత్తుల వారికి, అన్నిరంగాల వారికి జన్మరాశి రీత్యా పంచమరాశిలో సువర్ణమూర్తివంతుడూన గురుడు అదృష్టాన్ని కలిగిస్తాడు. ఉన్నతవిద్యకై విదేశాలకు వెళ్లే అవకాశం ఉంది. ఎప్పటికే ఇతరదేశాల్లో చదువు పూర్తిచేసినవారికి ఉన్నత ఉద్యోగాలు, ఇప్పటికే ఉద్యోగం పొందినవారికి కళ్యాణాదిశుభయోగములు, సంతానం సిద్ధిస్తాయి. మకర రాశివారు అప్రమత్తంగా ఉండి ఆర్థిక విషయాలలో క్రమశిక్షణ కలిగియుండటం అవసరం. వృత్తివ్యాపారాలలో ఆశించిన ఫలితాలు దక్కుతాయి. మీ స్వంత ఇంటిని మరియు సంపద మరియు కుటుంబాన్ని ప్రభావితం చేస్తుంది. ఉద్యోగులకు వేతనాలు పెరుగుతాయి అన్నిరంగాలలో ఆశించిన విశేష అభివృద్ధిని అనుభవిస్తారు. సంతానం కూడా ఆశించిన ప్రతిభ కనబరచి అండగా ఉంటారు. మీరు సంతానానికి ప్రేరణ కలగజేయడం ద్వారా వారి వృద్ధికి తోడ్పడతారు. సమాజంలో మీ స్థానం కూడా మెరుగుపడుతుంది. పెట్టుబడిలో లాభాలను ఆశించే సమయం ఇది. ఆర్థికస్థితి కూడా మెరుగుపడే అవకాశం ఉంది. ఉద్యోగ విషయాలలో ఎప్పటినుంచో సమస్యలు ఎదుర్కొనువారికి, న్యాయసహాయం అర్థించే వారికి అనుకూల సమయం. కోర్టు వ్యవహారాలు, లిటిగేషన్ నుండి విముక్తి పొందుతారు. స్వయం వృత్తుల వారికి, ఇండస్ట్రీలు సాంకేతిక రంగం వారికి, న్యాయవాదులకు, ధాన్యం కొనుగోలుదారులకు రైస్‌మిల్లర్లకు, కర్మాగారాలు నడిపేవారికి, సాంకేతిక నైపుణ్యతకలవారికి చాలా ప్రయోజనకరమైన సమయం. సాధారణంగా ద్వితీయస్థానమందలి శనైశ్చరుడు స్థానరీత్యా సామాన్య ఫలితాలను, క్రమేపీ మెరుగయిన ఫలితాలను ఒసగుచున్ననూ, ఇక్కడ వీరికి సువర్ణమూర్తివంతముచే సర్వత్రా శుభఫలితములను ఇచ్చును. ఉత్తరాషాఢ వారు మెరుపులు మెరిపిస్తూ విజయములు పొందుతారు. శ్రణం వారు స్ఫూర్తితో మరియు సృజనాత్మకతతో నిండి ఆశించిన ఫలితములు పొందుతారు. ధనిష్ఠ నక్షత్రం వారికి ఋణవిమోచన కలుగుతుంది. రాజకీయాలలో ఉండు వారికి ఉన్నతపదవులు వరించును. ప్రజల సమస్యలను యుక్తిగా పరిష్కరించి, ప్రజల ఆదరాభిమానాలు పొందెదరు. చిక్కు సమస్యల నుండి బయటపడెదరు. కోర్టు వ్యాజ్యాలు పరిష్కారం అవుతాయి. కుటుంబ సౌఖ్యం కలుగును. ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '8'

ఏప్రిల్: సంఘంలో పలుకుబడి, ఆరోగ్యంతో ధైర్యంగా కార్యభారాన్ని వహిస్తారు. ఉద్యోగులకు పదోన్నతి, వ్యాపారులకు ధనలాభం. విదేశీ ప్రయాణాలు లేక దూర ప్రయాణాలు కలిసివస్తాయి.

మే: వృత్తి ఉద్యోగాలలో పూర్తి సంతృప్తి, ఆర్థిక పరిపుష్టి, కొత్త పథకాలకు శ్రీకారం చుడతారు. ధైర్యసాహసాలను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందుతారు. అంటువ్యాధులు, అగ్ని సంబంధ వ్రణములకు అస్వస్థకు గురయ్యే అవకాశం ఉంది.

జూన్: వ్యక్తిగత జీవితం సమస్యలతో కూడి ఉంటుంది. స్టాక్‌మార్కెట్ పెట్టుబడులు, స్పెక్యులేషన్ పనికిరావు, నెల రెండవభాగంలో మంచి ఆదాయం. అధికారులతో, సహచరులతో సత్సంబంధాలు ఉంటాయి

జులై: ఉత్తమ ఫలితాలను ఆశించలేరు. మానసిక, శారీరిక ఒత్తిడితో ఉంటారు. స్త్రీలతో సంభాషణ సమయంలో జాగరూకతతో ఉండాలి. నోటిని అదుపులో ఉంచుట మంచిది. ఆర్థిక విషయాలు సామాన్యం.

ఆగస్టు: విజయాన్ని వారిస్తుంది. న్యాయవాదులు, ఇతరులు వాగ్ధాటితో ఇతరులను కష్టం నుండి బయటపడెయ్యొచ్చు. సాంఘికంగా మంచి గౌరవప్రదమైన స్థానంతో పురోగమనం సాధిస్తారు.

సెప్టెంబర్: ఉన్నతమైన ఆశయములే మిమ్ములను ముందుకు నడిపిస్తాయి. ఒక ఆహ్లాదకరమూన జీవనశైలికి అలవాటు పడతారు. బంధుమిత్రుల ప్రశంసలు, మంచి మిత్రుల అండ మీకు ఉంటుంది

అక్టోబర్: ప్రారంభంలో అధిక ఖర్చులు, ముక్కు, గొంతు, చెవి వైద్యుల సహాయం అవసరం అవుతుంది. వస్త్రాలు, నిత్యకృత్య అవసరాలు కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ధనలాభాలు వరిస్తాయి.

నవంబర్: సాంఘికకార్యకలాపాల్లో ఆధ్యాత్మిక విషయాల్లో పాల్గొంటారు ధాతృత్వాన్ని ప్రదర్శిస్తారు. పలురకాలుగా ఆదాయం పెరుగుతుంది.

డిసెంబర్: వ్యవసాయదారులకు కలిసివచ్చే సమయం. శత్రువులపై విజయం సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలలో గౌరవం, ఆర్థిక పరిపుష్టి

జనవరి: గతం నుంచి పేచీలలో సాగుతున్న వైవాహిక బంధాలు ఒక కొలిక్కి వస్తాయి. సహనాన్ని అలవరచుకోవడం ఇప్పుడు సరైన పని

ఫిబ్రవరి: విద్యార్థులు, వక్తృత్వపు పోటీలలోనూ, చర్చావేదికలలో రాణించి బహుమతులు గెలుచుకుంటారు. వ్యక్తిగతంగా విలువ పెంచుకోవడం అంటే ఉద్యోగ నియామకపు పరీక్షల్లో నెగ్గుతారు.

మార్చి: గృహమున సంతానం విషయంలో శుభవార్త వింటారు.జీవనం ఆనందమయంగా ఉంటుంది. దూర ప్రాంతాలకు వెళ్లవలసివస్తుంది. విదేశీప్రయాణాలు కలిసి వస్తాయి. మిత్రుల సహకారం ఉంటుంది





# వివాహాది శుభ ముహూర్తములు

(31వ తేదీ తరువాయి వివరాలు)

ఫిబ్రవరి 15: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,ఉపనయనం,దేవతాప్రతిష్ఠ,గృహారంభం, గృహప్రవేశం, 16: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,ఉపనయనం,దేవతాప్రతిష్ఠ,వివాహం గృహారంభం, గర్భాదానం, 17: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,ఉపనయనం, దేవతా ప్రతిష్ఠ,గృహారంభం,ఊయల,గర్భాదానం, 20: ఊయల,వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, 21: వివాహం,దేవతాప్రతిష్ఠ,గృహారంభం,గృహప్రవేశం 22: వివాహం గర్భాదానం,గృహారంభం, 23: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,ఉపనయనం, దేవతా ప్రతిష్ఠ,వివాహం,గృహారంభం,గర్భాదానం, 24: ఊయల,వ్యాపారం,గృహప్రవేశం

మార్చి 1: వ్యాపారం, వివాహం, గృహారంభం, 2: అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, వివాహం, గృహారంభం, గృహప్రవేశం

6: వివాహం, గర్భాదానం, గృహప్రవేశం, వివాహం, గృహారంభం

7: అన్నప్రాసన,అక్షరాభ్యాసం, వివాహం, గృహారంభం, గృహప్రవేశం, గర్భాదానం, 8: గర్భాదానం, గృహారంభం

9: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,ఉపనయనం,దేవతాప్రతిష్ఠ,గృహారంభం,గర్భాదానం

10: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,ఉపనయనం, దేవతాప్రతిష్ఠ, గృహారంభం,

11: వివాహం, గృహారంభం, 12: అక్షరాభ్యాసం,అన్నప్రాసన, ఉపనయనం,దేవతా ప్రతిష్ఠ, వివాహం, గృహారంభం, ఊయల, వ్యాపారం, గర్భాదానం, గృహప్రవేశం,

14: అన్నప్రాసన,అక్షరాభ్యాసం,వివాహం,దేవతా ప్రతిష్ఠ,గృహారంభం,గృహప్రవేశం, గర్భాదానం,15: అన్నప్రాసన,వివాహం,అక్షరాభ్యాసం,గృహారంభం,17:అన్నప్రాసన అక్షరాభ్యాసం, ఉపనయనం,దేవతాప్రతిష్ఠ, గృహారంభం, గృహప్రవేశం, ఊయల, వ్యాపారం, 22: అన్నప్రాసన,ఊయల, 30: నూతన వస్త్రధారణ

## శుభ ముహూర్త విషయములు

వివాహము: విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి - తిథులు, బుధ,గురు,శుక్రవారములు, రోహిణి, మృగశిర, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, వృషభ, మిథున, కర్కాటక, తుల, కన్యా, ధను, మీన లగ్నములు మంచివి.

సప్తమ(7వ)స్థానంలో ఏ గ్రహమూ లేకుండా ఉండవలెను. మీనరాశిలో సూర్యుడు ఉండగా చైత్రమాసం వచ్చినచో ఆ మాసం నందు ముహూర్తం పెట్టరాదు. అష్టమశుద్ధి చూచేది. కుమార్తె వివాహానంతరం కుమారుని వివాహం చేయవలెను. కుమారునకు ముందు ఉపనయనం చేసిన తర్వాత కుమార్తెకు వివాహం చేయవచ్చు ఏకోదరులకు 6 నెలల లోపల వివాహం చేయరాదు. కానీ ఫాల్గుణ మాసం ముందు ఒకరికి చైత్ర మాసం ముందు ఒకరికి వివాహం చేయవచ్చును. అన్నదమ్ముళ్లకు అక్కచెల్లెళ్లకిచ్చి వివాహం చేయరాదు. ఇద్దరు సోదరులకు ఒకే లగ్నంలో, ఒకే ఇంటిలో వివాహం కానీ, ఉపనయనం కానీ చేయరాదు. ఒకే ఇంటి ఆవరణయందు మూడు వివాహములు చేయరాదు.

పునర్వివాహము: భార్య పోయినవారు మరో వివాహం చేసుకోదలచిన యెడల, చనిపోయిన భార్య యొక్క సంతానం జీవించి ఉన్నట్లైతే బేసి మాసంలోనూ, సంతానం లేని యెడల సరి మాసంలోనూ, సరి సంవత్సరంలోనూ వివాహం చేసుకొనవలెను. వివాహ సమయంలో తండ్రి మరణించిన యెడల ఒక ఏడాదిపాటు, తల్లి మరణించిన యెడల 6 నెలలు, భార్య మరణిస్తే 3 నెలలు, పుత్రులు కానీ, సోదరులు కానీ మరణించిన యెడల వివాహం వాయిదా వేసుకొనవలెను.

నిశ్చయ తాంబూలాలకు: విదియ,తదియ,పంచమి,సప్తమి,దశమి,శుక్లపక్షమున ఏకాదశి,త్రయోదశి,పౌర్ణమి తిథులయందు, అశ్విని, పునర్వసు, పుష్యమి నక్షత్రములు బుధ, గురు, శనివారములయందునూ లగ్నమునకు 5-9 స్థానములయందు పాపగ్రహములు లేకుండగానూ నిత్య తాంబూలాలు తీసుకొనుటకు మంచిది.

పెండ్లి కుమార్తెను, పెండ్లి కుమారుని చేయుటకు: ఆది,బుధ,గురు,శనివారములు మంచితిథులు, పునర్వసు, పుష్యమి, అశ్విని, అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, శ్రవణ ధనిష్ట నక్షత్రములు మంచివి. మంగళవారం పెండ్లికుమారుని, పెండ్లి కుమార్తెను చేయరాదు, పసుపుకొమ్ములు కొట్టరాదు. సోమ, శుక్ర వారములు మధ్యమము. సింహరాశియందు గురుడు సంచరించు కాలమందు వివాహాది శుభకార్యాలు చేయరాదు.

పెండ్లి పీట: పెండ్లిపీట 6 అంగుళముల ఎత్తు, 37 అంగుళముల పొడవు, 5 అంగుళముల వెడల్పు ఉండునట్లు చేయించవలెను.

గర్భాదానము: విదియ,తదియ,పంచమి,సప్తమి,దశమి,త్రయోదశి తిథులు, సోమ,బుధ,గురు,శుక్రవారములు, రోహిణి,మృగశిర,పునర్వసు,పుష్యమి, ఉత్తర,హస్త,చిత్త అనూరాధ,ఉత్తరాషాఢ,శ్రావణ,ధనిష్ట,శతభిష,ఉత్తరాభాద్ర నక్షత్రములు, వృషభ,కర్కాటక,కన్య,తుల,ధనుస్సు,మీన లగ్నములు,లగ్నశుద్ధి,అష్టమశుద్ధి సంధ్యాసమయం పనికిరావు. గురు,చంద్ర,శుక్రబలం కావలెను. ఇరువురిలో ఏ ఒక్కరికీ నైధనతార కాకూడదు. వివాహమైన 16 రోజులలోపున ముహూర్తములు చూడనవసరం లేదు.

నిషేకము: విదియ,తదియ,పంచమి,సప్తమి,దశమి తిథులు, సోమ,బుధ,గురు,శుక్రవారములు, అశ్వ,రోహి,ఉత్తర,హస్త,స్వాతి,అనూ॥,ఉ॥షాఢ,శ్రవణ,ఉ॥భాద్ర నక్షత్రాలు వృషభ, మిథున, కర్కాటక, కన్య,తుల, ధనుర్మీన లగ్నములు, లగ్నశుద్ధి మంచివి. సంధ్యా, పర్వ, వ్రత, శ్రాద్ధ దినములు పనికిరావు. వయోవతియైన స్త్రీ రజస్వల కాలస్యముగానున్నచో భర్తతో కలుపుటను నిషేకమందురు.

నవ వధూ ప్రవేశము: విదియ,పంచమి,సప్తమి,దశమితిథులును, బుధ,గురు,శుక్రవారములును, అశ్వ,రోహిణి,మృగ,పుష్య,ఉత్తరాత్రయం,హస్త,చిత్త,స్వాతి,అనూ,శ్రవణ మఖ,మూల,పున,ధను,కుంభ,మీన లగ్నములు మంచివి,

వివాహము జరిగిన 6వ రోజు మొదలు 16 రోజులలోపున తిథి,వారాది నక్షత్రములను పాటించక గృహప్రవేశము చేయవచ్చును. ముహూర్తములు చూడనవసరంలేదు. కొత్త పెండ్లికూరు పెండ్లియైన మొదటి ఏడాదిలో అత్తవారింట జ్యేష్ఠమాసములోయున్న బావగార్కి, పుష్యమాసములో మామగార్కి, అధికమాసములో భర్తకు, క్షయ మాసములో తనకు కీడు సంభవించును. పెండ్లియైన మొదటి చైత్రమాసములో పుట్టింటయుండరాదు. తండ్రికి హాని కలుగును. ఆషాడమాసములో అత్తవారింట యున్న మామగారికి కీడు కలుగును.






# కుంభ రాశి ఫలం

ధనిష్ఠ: 3,4 శతభిషం: 1,2,3,4 పూరాభాద్ర: 1,2,3 పాదములు

ఆదాయం-14, వ్యయం-14, రాజపూజ్యం-6, అవమానం-1



చతుర్థ స్థానమందు గురుడుయుండుటచేత వీరికి గృహనిర్మాణాలు వీరికి కలిసివస్తాయి. కఠోర పరిశ్రమచేసి ధనం సంపాదిస్తారు. ఆర్థిక స్థిరత్వం సాధిస్తారు, ఉద్యోగస్తుల విషయంలో స్థానమార్పు, బదిలీలు తప్పవు. ఇంటికి, స్నేహితులకు మరియు కుటుంబానికి దూరంగా నివసించవలసి ఉంటుంది మరియు ఒకరకమైన దీనత్వంతో జీవనం గడపవలసి ఉంటుంది. గృహనిర్మాణాదులు చేయటం లేదా స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే పనిలే నిమగ్నమైయుండుట, ఉద్యోగుల బదిలీ మరియు పనివత్తిడి ఉంటుంది. యోగాభ్యాసం, ఆధ్యాత్మిక చింతనతో కాలక్షేపం చేసి కొంతవరకు జీవనంలో ఒడిదుడుకులను అధిగమించవచ్చు. సంపాదన, ధనవ్యయం రెండూ సమపాళ్లలో ఉంటాయి. బంధువు మరియు కుటుంబసభ్యులతో స్నేహపూర్వకంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆస్తిపంపకాలు, ఆర్థిక వ్యవహారాల విషయంలో సంయమనం పాటించి ప్రస్తుతానికి వాయిదావేయటం మంచిది. ఆర్థిక సమతుల్యతను సాధించడానికి దుబారా ఖర్చులను తగ్గించుకోవాలి. విందులు, వినోదాల విషయంలో స్వీయనియంత్రణ అవసరం. ప్రయాణాలలో మార్గావరోధాల వలన అప్రమత్తతగా ఉండి గతిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. స్థానమార్పు, నూతన గృహ నిర్మాణం లేదా కొనుగోలు కలిసి వస్తాయి.

శని స్వక్షేత్రంలో సంచారం ఆరాశిలో ఎవరికైనా ఏ వృత్తివారికైనా మిశ్రమ ఫలితాలనిస్తుంది. వ్యాపారాలలో ఉత్థానపతనాలు, వైద్య సహాయం కొరకు ఆసుపత్రిలో చేరతారు. మీకు దైవబలం వెన్నంటి ఉంటుంది. మీకు ఆశించిన ఫలితాలు కలుగుతాయి. మీ కెరీర్ స్థిరత్వం కలుగుతుంది. వృత్తిపరమైర ఆధిక్యతను ప్రదర్శించి అందరి మన్ననలు పొందుతారు. వచ్చే ఏడాదిలో సంపాదించే ధనాన్ని భౌతిక సుఖాన్ని అనుభవించేందుకు ఈ ఓడాది కఠోర పరిశ్రమ ద్వారా సాధించి స్థిరత్వాన్ని పొందుతారు. గృహ నిర్మాణ సమయంలో సంపాదించిన సొమ్ము చోరుల పాలు కాకుండా అప్రమత్తత అవసరం. వాదనలు చేయడం అనవసరం. మత్స్యకార వ్యాపారులకు ఈ ఏడాది గతం కంటే మెరుగ్గా ఉంటుంది. ధాన్యం వ్యాపారులకు మిశ్రమ ఫలితం. పౌల్ట్రీ రంగం వారికి సామాన్యం. స్థిరాస్తి వ్యాపారులకు, బిల్డర్లకు మెరుగైన ఫలితాలు వస్తాయి. ధనిష్ఠ నక్షత్రం వారికి ఉద్యోగంలో ఉన్నతి. శతభిష నక్షత్రం వారికి విద్యా, ఉద్యోగ విషయాలలో ముందంజ. పూర్వాభాద్ర నక్షత్రం వారికి చేసే పనిలో ఏకాగ్రత పెడితే మంచి ఫలితాలు పొందుతారు. ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '8'

ఏప్రిల్: కాలయాపనచేస్తూ అందివచ్చిన అవకాశాలు జారవిడుచుకుంటారు ప్రతిబంధకాలను అధిగమించుటకు శక్తులను కూడగట్టే ప్రయత్నంచేయాలి

మే: క్రమేపీ స్వీయవృద్ధిని సాధిస్తూ, స్థిరత్వాన్ని పొందుతారు. గతం నుండి గుణపాఠాలు నేర్చుకుని విశ్రాంతిగా యోగాభ్యాసం చేస్తూ ఏకాగ్రత సాధిస్తూ సుఖజీవనం చేస్తారు, ఆధ్యాత్మికంగా ఉంటారు.

జూన్: మీప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తాయి. మీకు మరింత ప్రేరణను ఇస్తుంది. శరీరసత్తువ మరియు ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. దీర్ఘకాలికవ్యాధుల నుండి ఉపశమనం పొందుతారు.

జులై: చదువుల్లో ప్రతిభాపాటవాలతో రాణిస్తారు. కొత్త విషయాలను నేర్చుకుని ఆసక్తితో కృషిచేసి కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటారు. పోటీపరీక్షలలో ఖచ్చితంగా విజయం సాధిస్తారు.

ఆగస్టు: ఇది ఆదాయవృద్ధికి కొత్త అవకాశాలను తెస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు అనుకూలం. అందరూ ఆరోగ్యంగా ఉండి జీవితభాగస్వామి, కుటుంబసభ్యుల ఆనందాన్ని చూస్తారు.

సెప్టెంబర్: చెడుసావాసాలకు దూరంగా ఉండాలి. సహోద్యోగులతో వివాదాల నుండి తెలివిగా తప్పించుకుంటారు. విద్యార్థులు ప్రయత్నం తీవ్రతరం చేస్తారు. కృషి మరియు శ్రద్ధ యొక్క అవసరాన్ని గుర్తిస్తారు.

అక్టోబర్: మీసామాజికస్థితి పెరుగుతుంది. విలాసవంతమైన జీవనశైలి అనుభవిస్తారు. పిల్లల వ్యవహారాలు కూడా సజావుగా సాగుతాయి. తెలివైన నిర్ణయాలు తీసుకునే సమయస్ఫూర్తి కలిగి ఉంటారు.

నవంబర్: మెరుగైన విజ్ఞానాన్ని శిక్షణపొంది ప్రొఫైల్‌ని వృద్ధి చేసుకుంటారు. అన్ని వృత్తులవారు మంచి ఆదాయాన్ని పొందుతారు. మీరు మానసికంగా చాలా శాంతిని పొంది వ్యతిరేక శక్తులను జయిస్తారు.

డిసెంబర్: అభివృద్ధి మరియు లాభాలను పొందే శుభతరుణం ఇది. ఈకాలంలో కూడా ఉద్యోగం విషయంలో ఉన్నతి అంటే ప్రమోషన్ మరియు జీతం పెంపు ఉంటుంది. కొత్త అవకాశాలను పొందుతారు.

జనవరి: పైఅధికారులు మిమ్ములను ప్రశంసిస్తారు. పలుకుబడి, గుర్తింపు పొందుతారు. సామాజికంగా, ఆరోగ్యపరంగా కూడా బాగుంటుంది.

ఫిబ్రవరి: ఈనెల వృత్తి వ్యాపారాలకు అనూహ్యమైన అవకాశాలను లాభాలను తెస్తుంది. ఆర్థికస్థితి మెరుగవుతుంది. ఆరోగ్యవిషయాలు కూడా అనుకూలం. దూరపు ప్రయాణాలు కలిసి వస్తాయి.

మార్చి: గృహోపకరణాలు, అలంకరణ వస్తువులు, రత్నాలు మరియు ఆభరణాల కొనుగోలు కోసం డబ్బును ఖర్చు చేసే అవకాశం ఉంది సంగీతంపట్ల అభిరుచి, ఆసక్తి పెంచుకుంటారు.









## ఏకోదర సంస్కార నిర్ణయం

అన్నదమ్ములకు ఒకేరీతి సంస్కారములు ఒకేసారి చేయకూడదు కనీసం 6నెలల వ్యవధి ఉండవలెను. తప్పనిసరైతే ఉగాది పండుగ ముందు ఒకరికి తర్వాత ఒకరికి చేయు ఆచారము కలదు. అన్నాచెల్లెళ్లకు ఒకే సంస్కారం చేసిన తదుపరి కన్యను తెచ్చుకోవలయును. అనగా పుత్రిక వివాహం తర్వాత పుత్రుని వివాహము చేయవలెను. తన పుత్రికను ఇచ్చిన ఇంటిలో కుమారునికి కన్యను తేకూడదు. మొదట ఇవ్వబడిన పుత్రిక జీవించి ఉండగా మరలా ఇంకో పుత్రికను ఇవ్వకూడదు. జేష్ఠ్య పుత్రికాపుత్రులను విడిచి తదుపరి సంతానమునకు సంస్కారం చేయకూడదు. ఇంట వివాహ శుభకార్యానంతరం పుత్రునకు కేశఖండనము, ఉపనయనము జరపరాదు









# మీన రాశి ఫలం

పూర్వాభాద్ర: 4 ఉత్తరాభాద్ర: 1,2,3,4 రేవతి: 1,2,3,4 పాదములు

ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-2, అవమానం-4

బృహస్పతి జన్మరాశికి 3వస్థానమైన వృషభంలోనికి ప్రవేశించినప్పుడు మీనరాశివారు జీవితంలో కొన్నిసవాళ్లను ఎదుర్కొంటారు. కొన్నిరకాలుగా అడ్డంకుల కారణంగా వ్యాపారవ్యవహారాలు అంతంత మాత్రంగానే ఉంటాయి. కొంత ధననష్టం కూడా జరిగేఅవకాశం ఉన్నందున ఆర్థిక పరంగా ఇది అనుకూలసమయంకాదు. ఉద్యోగస్తులు పైఅధికారులతో ప్రైవేటురంగ ఉద్యోగులు వారి యజమానుల నుండి సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. తృతీయ స్థానానికి కారకులైన తోబుట్టువు మరియు స్నేహితులతో సత్సంబంధాలను కృషిచేసి స్థిరపరచుకోవాల్సి ఉంటుంది. ఆరోగ్యవిషయాలలో చాలాజాగ్రత్తగాఉండాలి. ఆధ్యాత్మిక పరమైన విషయమై దూరప్రాంతప్రయాణాలు చేయాల్సి రావచ్చు. మీన రాశివారికి ఈ ఏడాది అంతా జన్మ, సప్తమ రాశిలోనూ, లోహమూర్తులుగా ఆశించిన ఫలితాలు కలుగకపోగా అనేకమైన సవాళ్లను ఎదుర్కొనవలసి వస్తుంది. వృత్తివ్యాఆపారాలు సామాన్యం అయితే వైద్య వృత్తి వారికి ఔషధ కంపెనీల వారికి, తోలు ఉత్పత్తి మరయిఉ వినిమయ సంస్థలకు విషమాపక ఔషదముల తయారీసంస్థల వారికి, పరధాన్యాల వర్తకులకు మత్స్య, మాంసఉత్పత్తిదారులకు విశేషమైన ఫలితాలు కలుగుతాయి. చెడు స్వభావము గలవారికి, మత్తుపదార్థాలను సేవించేవారికి, జూద, వ్యభిచార గృహాలను సందర్శించే వారికి, చీకటి మార్గాల ద్వారా డబ్బు సంపాదించేవారికి, నిజాయితీగా లేనివారికి వారి తెరవెనుక భాగోతాలు బయటపడే అవకాశం ఉంది.

సప్తమస్థాన స్థిత కేతువుయొక్క చేదుఫలితాలైన ఆరోగ్యసమస్యలనుండి బయటపడుటకు, మానసికంగా ఒత్తిడిని అధిగమించుటకు క్రమపద్ధతిలో కాలినడక, యోగాభ్యాసం నిత్యం చేయాలి. ఆంజనేయ స్వామి వారి స్తోత్రములు నిత్యం పఠించుట వలన పై దుష్ఫలితముల నుండి బయట పడవచ్చును. వైవాహిక జీవితంలో కూడా చాలా అన్యోన్యతతో కూడి గందరగోళాలు లేకుండా ఉంటుంది. ఆర్థిక సమతుల్యత కాపాడుకోవటం కోసం ఖర్చులను తగి&ంచుకునా దిశగా పనిచేయాలి. పూర్వాభాద్రవారు అందరి మన్ననలను పొందుతారు. ఉత్తరాభాద్రవారు సత్కర్మాచారణ చేసేవారుగానూ, రేవతి నక్షత్రం వారు దాతృత్వం కలిగి స్థిరమైన ఆలోచనలు కలిగి ఉంటారు. రాజకీయ నాయకులకు ఎప్పటికప్పుడు కొత్తకొత్త సమస్యలు ఏర్పడుచుండును. అవినీతి ఆరోపణలను ఎదర్కొనవలసి రావచ్చును. పదవిని నిలబెట్టుకొనుటలో ఎక్కువ శ్రమ పడుదురు, పలుకుబడి తగ్గును. కీళ్లనొప్పులు, అనారోగ్యం కలుగును అనవసర ధన వ్యయం. ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య '3'

ఏప్రిల్: బంధుమిత్రులతో కలహములు, మనోవిచారం, వైద్యరీత్యా ధనవ్యయం, తలంచిన కార్యములకు ఆటంకములు, ఉద్యోగప్రయత్నం నెరవేరుట, పరస్త్రీ వ్యామోహం, ఆకస్మికంగా దెబ్బలు తగులుట

మే: చర్మసంబంధ వ్యాధులు, పనిముట్ల వలన దెబ్బలు తగుల్తాయి. చెడువ్యసనములు, పరస్త్రీ వ్యామోహం, నూతన వస్తు, వస్త్ర లాభం.

జూన్: సాంఘికంగా గౌరవమర్యాదలు పెరుగును. స్థిరాస్తులు వృద్ధి చేయుట జరుగును. అన్నదమ్ములు, బంధువులతో విరోధం.

జులై: రాబడికి తగిన ఖర్చులు ఉంటాయి. ఏ పని తలపెట్టినా ఆటంకములు, ప్రయాణాలలో ఇబ్బందులు, అపనిందలు, కోర్టు వ్యవహారాలలో చిక్కులు, స్థిరాస్థి విషయంలో తగాదాలు.

ఆగస్టు: క్రమవిక్రయముల వలన లాభించును. నూతనప్రయత్నాలు అనుకూలించును. భార్యాబిడ్డల వలన మాటలు పడవలసి వస్తుంది. పెంపుడు జంతువుల వలన సమస్యలు, శతృవృద్ధి.

సెప్టెంబర్: చేయు కృషి యందు అభివృద్ధి, ధనాదాయము బాగుండుట రామడికి మించిన ఖర్చులు, అపనిందలు, నమ్మినవారి వలన మోసములు స్త్రీలతో విరోధములు, వాహన ప్రమాదములు

అక్టోబర్: ప్రభుత్వాధికారులతో గొడవలు, స్థలమార్పులు, తక్కువ వారి వలన మాటలు పడుట, నమ్మినవారి వలన మోసములు, శతృవృద్ధి, సంగీత సాహిత్యముల యందు ఆసక్తి, విలువైన వస్తువులు కొనుట.

నవంబర్: వృత్తి వ్యాపారములలో లాభనష్టములు సమానముగా ఉండుట. తండ్రికి అనారోగ్యం, తలంచిన కార్యములకు ఆటంకములు, నూతనవ్యక్తులతో స్నేహం, ప్రేలుడు సామానులవల్ల దెబ్బలు తగులుట

డిసెంబర్: కోర్టు వ్యవహారములు పరిష్కారమునకు వచ్చును. స్త్రీల వలన లాభించుట, నూతన వ్యక్తులతో పరిచములు, స్త్రీ సాంగత్యం

జనవరి: వివాహాది శుభకార్య ప్రయత్నములు అనుకూలించును. చేయు కృషి వృత్తి, వ్యాపారములయందు అభివృద్ధిగాయుండును. పాతబాకీలు వసూలు అగును. ధనాదాయం బాగుంటుంది.

ఫిబ్రవరి: ఆకస్మిక కలహములు, స్థలమార్పులు, అనవసర ధనవ్యయం విష జంతు భయం, పెద్దలను కలియుట, ఉపకార లాభములు పొందుట, రావలసిన సొమ్ము వసూలగుట.

మార్చి: బంధుమిత్ర కలహములు, శారీరక సంబంధమూన బాధలు, వ్యసనముల యందు ఆసక్తి, స్థిరాస్తులు అమ్ముట, రాబడికి మించిన ఖర్చులు, వేళకు తిండి, నిద్ర సరిగా లేకపోవుట. స్వీయ నియంత్రణ విధించుకుని ఇతరులతో సత్సంబంధాలు మెరుగుపరుచుకుంటారు.







SRI SANKAR TRADERS

నాణ్యతకు - నమ్మకానికి మరోపేరు

# శ్రీ శంకర్ ట్రేడర్స్
# SRI SANKAR TRADERS

ALL KINDS OF PLYWOOD, LAMINATES, VENEER, WOOD BEADINGS

# 6-9-7, Viswateja Apartments,
9/2, Arundelpet, GUNTUR-2.
Ph: 9618 398 398, 0863-6644687

Authorised Dealers

TIGER
Give Shape to Your Dreams with ...
DOOR, BOARD & PLY

GREEN PANELMAX
MDF BOARD


డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు & రైతు సోదరులకు శ్రీ క్రోధినామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
సంచలనం సృష్టిస్తున్న హైబ్రిడ్ ప్రత్తి విత్తనములు
వేద ధర్మ గోల్డ్
వేద Dr.చంద్ర గోల్డ్
వేద ప్లాటినం
వేద అభయ గోల్డ్
వేద గౌతమి గోల్డ్
డా॥ పి. చంద్రశేఖర్
MSc.(Ag), Ph.D
మేనేజింగ్ డైరెక్టర్
వేద సీడ్స్
తులసి ధర్మచరణ్
MBA
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్